

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 137 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 23 సెప్టెంబర్ 2025 | వెల : 4/-



## కాంగ్రెస్‌కు ఓటేస్తే మన ఇండ్లను కూల్చేందుకు లైసెన్స్ ఇచ్చినట్లే

- దొంగను దొంగ లెక్క చూడక మరెలా చూస్తారు..?
- పేద ఇండ్లను రేవంత్‌రెడ్డి ఆదివారమే ఎందుకు కూల్చివేస్తున్నారు
- గతంలో హైకోర్టు సెలవు దినాల్లో కూల్చివేతలు వద్దని స్పష్టంగా చెప్పింది
- మోదీ జీఎస్టీ తగ్గించి పండగ చేస్కో అంటున్నడు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

హైదరాబాద్

కాంగ్రెస్‌కు ఓటేస్తే మన ఇండ్లను కూల్చేందుకు లైసెన్స్ ఇచ్చినట్లే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ బోరబండ డివిజన్ బూత్‌స్థాయి - మిగతా3లో

## తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ అభివృద్ధిపై
# స్పెషల్ ఫోకస్

- తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్
- ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం
- వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు
- మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు ముఖ్యమంత్రి సూచనలు
- వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలి



హైదరాబాద్

తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు అధికారులు. ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సీఎంకు వివరించారు అధికారులు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను - మిగతా3లో




## నా రీల్స్ చూడటం తగ్గించండి సారూ..

ఢిల్లీ సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు

కేజ్రీవాల్ పంజాబ్ ప్రజలపై దృష్టి పెట్టాలి

## ట్రంప్ హెచ్1బీ వీసా నిర్ణయంతో అమెరికా కంపెనీలపై రూ.1.23 లక్షల కోట్ల భారం



ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి రావొచ్చు

ఫిబ్రవరిలో లాటరీలో రానున్న కొత్త దరఖాస్తులకు మాత్రమే ఇది వర్తించనుంది

## స్వదేశీ ఉత్పత్తులే కొనాలి.. విక్రయించాలి

- జీఎస్టీ సంస్కరణలపై దేశ ప్రజలను ప్రధాని మోదీ లేఖ
- దేశవ్యాప్తంగా 'జీఎస్టీ పొదుపు ఉత్సవం' మొదలైంది
- "తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు ప్రజల్లో పొదుపును పెంచుతాయి
- రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, ఎంఎస్ఎంఈ తదితర అన్ని వర్గాలకు నేరుగా లబ్ధి చేకూరుతుంది.



## రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం
# వేగవంతం చేయాలి



- రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలతో పాటు రేడియల్ రోడ్ల నిర్మాణంపై అధికారులకు పలు సూచనలు
- పెండింగ్ భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలి
- వీలైనంత త్వరగా రూట్ మ్యాప్‌పై తుది నిర్ణయం తీసుకోవాలి
- హైదరాబాద్– శ్రీశైలం హైవేలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం నుంచి వీలైనంత త్వరగా అనుమతులు తీసుకోవాలి

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం మాట్లాడారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలతో పాటు రేడియల్ రోడ్ల నిర్మాణంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందుకు అవసరమైన పెండింగ్ భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. - మిగతా3లో



## టారిఫ్‌లపై ఎందుకు స్పందించట్లేదంటే

- రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- "అవును ప్రభుత్వం ఇంతవరకు రియాక్ట్ కాలేదు
- విశాల దృక్పథం, గొప్ప మనసు ఉన్నవారు ఏ విషయంపైనైనా వెంటనే స్పందించరు"
- పాక్ ఆక్రమిత కశ్మీర్ శాంతియుతంగానే భారత్‌లో భాగమవుతుంది
- రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. "దానంతట అదే పీఓకే మన పరిధిలోకి వస్తుంది.

## మూడు విడతల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు

- మూడు విడతల్లో నిర్వహించే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉన్నట్టు సమాచారం
- ఈనెల 28న ఛట్‌పూజ ముగిసిన అనంతరం ఎన్నికలు నిర్వహించనుంది
- సెప్టెంబర్ 30న ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రచురించనుంది
- రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్లను ఈసీ తొలగించింది.



## నళినికి మద్దతుగా నిలిచిన
# బిజెపి బృందం

ఇప్పటికైనా ఆమె రిటైర్మెంట్ ప్రయోజనాలను విడుదల చేయాలి


ఆమెను మానసిక వేదన నుండి బయటకు తీసుకోవాలని డిమాండ్

భువనగిరి నళిని స్వగృహానికి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు బృందం



హైదరాబాద్

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాజీ డీఎస్పీ నళినిని ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నళిని గారి ఆరోగ్య పరిస్థితి, ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి , మాజీ ఎంపీ, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బూర నర్సయ్య గౌడ్ , సీనియర్ నాయకులు గూడూరు నారాయణ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ , ఇతర సీనియర్ నాయకులు ఉన్నారు. ఈ సందర్భం గా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూనళిని తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీస్ ఫోర్స్‌లో ఉన్నప్పటికీ జై తెలంగాణ - మిగతా3లో



## ట్రంప్ ఎన్నడూ ప్రధాని మోదీని వ్యతిరేకించలేదు

- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచ అగ్రనేతలతో వ్యక్తిగత స్నేహం ఉంది
- అందుకే ప్రధానిమోదీకి అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా ఉంది
- భారత్-అమెరికా సంబంధాలలో ఎటువంటి విఘాతం ఏర్పడబోదు
- మోదీ తనకు గొప్ప స్నేహితుడని చెబుతూనే ఉన్నారు

# మూడు విడతల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు

**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉన్నట్టు సమాచారం. ఈనెల 28న ఛట్‌పూజ ముగిసిన అనంతరం ఎన్నికలు నిర్వహించనుందని, నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకూ మూడు విడతల్లో ఎన్నికలు జరుగవచ్చని కథనాలు వెలువడుతున్నాయి. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది. దీంతో ఈ గడువుకు ముందే ఎన్నికల ప్రక్రియ ఈసీ పూర్తి చేయాల్సి ఉంది. ఎన్నికల సన్నాహకాలు, తుది ఓటర్ల జాబితాపై సమీక్ష కోసం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వచ్చే వారంలో బిహార్‌లో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 30న ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రచురించనుంది. కాగా, ఎన్నికల కమిషన్ ఇటీవలే పూర్తి చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై బిహార్‌లో రాజకీయ వేడి రగిలింది. రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్లను ఈసీ



తొలగించింది. నిజమైన ఓటర్లను తొలగించేందుకే ఈసీ ఈ చర్య చేపట్టిందని విపక్ష 'ఇండియా' కూటమి తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30న ప్రచురితమయ్యే తుది ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు జరిగినట్టు గుర్తించినా మొత్తం ప్రక్రియనే రద్దు చేస్తామని సుప్రీంకోర్టు గత వారంలో హెచ్చరించింది.

**2020లోనూ మూడు దశల్లో పోలింగ్**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతల్లో జరగడం కొత్త కాదు. 2020లోనూ మూడు విడతలుగా పోలింగ్ నిర్వహించారు. అక్టోబర్ 28న 71 సీట్లకు పోలింగ్ జరుగగా, నవంబర్ 3న 94 నియోజకవర్గాల్లోనూ, నవంబర్ 7న 78 నియోజకవర్గాల్లోనూ పోలింగ్ జరిగింది. నవంబర్ 10న ఫలితాలు ప్రకటించారు. 2015లో ఐదు విడతలుగా ఎన్నికలు జరిగాయి.

**రెండు కూటముల మధ్యే పోటీ**

ఈఏడాది కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ ఎన్డీయే, 'ఇండియా' కూటముల మధ్యే ఉంది. ఎన్డీయేలో బీజేపీ, జనతాదళ్ (యునైటెడ్), లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) భాగస్వాములుగా ఉన్నాయి. విపక్ష కూటమిలో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్, వామపక్షాలు ఉన్నాయి.

# ట్రంప్ హెచ్1బీ వీసా నిర్ణయంతో అమెరికా కంపెనీలపై రూ.1.23 లక్షల కోట్ల భారం

ఇంటర్నెట్‌డెస్క్: అమెరికా టెక్ కంపెనీల యాజమాన్యాలు ఇకనుంచి హెచ్1బీ వీసాలపై ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి రావొచ్చు. వీటి ఫీజును భారీగా పెంచి లక్ష డాలర్లు చేయడం సంస్థలకు మోయలేని భారంగా మారే ప్రమాదం ఉంది. ఈమేరకు ఫైనాన్షియల్‌టైమ్స్ ఓ కథనం వెలువరించింది. ఫిబ్రవరిలో లాటరీలో రానున్న కొత్త దరఖాస్తులకు మాత్రమే ఇది వర్తించనుంది. అమెరికన్లను నియమించుకొనేలా కంపెనీలపై ఒత్తిడి చేయడమే లక్ష్యంగా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొన్నారు. గతేడాది అన్నీకలిపి 1,41,000 హెచ్1బీ వీసాలు జారీ చేసినట్లు అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ లెక్కలు చెబుతున్నాయి. అదేస్థాయిలో వీసాలు జారీ చేస్తే.. వాటి కోసం చెల్లించాల్సిన ఫీజు మొత్తం 14 బిలియన్ డాలర్ల (రూ.1.23 లక్షల కోట్లు) గా అంచనాలు ఉన్నాయి. ఈ నిర్ణయం స్టార్టప్ సంస్థలకు శరాఘాతమేనని స్టార్టప్ ఇంక్యుబేటర్ వై కాంబినేటర్ సీఈవో గారీటాన్ వెల్లడించారు. విదేశాల్లోని టెక్ హబ్‌లకు ఇది ఓ బహుమతిగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్ నిర్ణయాన్ని కోర్టుల్లో సవాలు చేసే అవకాశం ఉందని ఓ న్యాయవాది వెల్లడించారు. ఈ వీసాలపై అధికారాల పరిధిని దాటి నిర్ణయం తీసుకొన్నారని చెబుతున్నారు. ట్రంప్ ప్రకటనను న్యాయస్థానాలు అడ్డుకొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీసాకు అవసరమైన కనీస



వేతనం పెంపు వంటి విస్తృత మార్పులపై ట్రంప్ కార్యవర్గం గురిపెట్టి ఈ ప్రకటన చేసిందన్నారు. ఇప్పటికే కొందరు రిపబ్లికన్ చట్టసభ సభ్యులు లాటరీ విధానంలో కాకుండా.. జీతాల ఆధారంగా ఈ వీసాలు మంజూరుచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఢాకాలో డెంగ్యూ దడ.. ఒక్క రోజులో రికార్డు స్థాయి మరణాలు

**ఢాకా:** బంగ్లాదేశ్‌ను డెంగ్యూ వ్యాధి పట్టిపీడిస్తోంది. దేశవ్యాప్తంగా అంతకంతకూ పెరుగుతున్న కేసులు, మరణాలు సంఖ్య ప్రభుత్వానికి దడ పుట్టిస్తోంది. దేశంలో డెంగ్యూ కారణంగా ఒక్క రోజులో రికార్డు స్థాయి మరణాల సంఖ్య నమోదైంది. దీర్ఘకాలిక రుతుపవన పరిస్థితులు, దోమల విజృంభణ కారణంగా డెంగ్యూ వ్యాప్తి మరింత తీవ్రమవుతున్నదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముందస్తుగా గుర్తించడం, సకాలంలో చికిత్స తీసుకోవడం, నిలిచిపోయిన మురుగు నీటిని తొలగించడం ద్వారా డెంగ్యూను తరిమికొట్టవచ్చని వారు సూచిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో డెంగ్యూ కారణంగా గడచిన 24 గంటల్లో 12 మంది మృతిచెందారు. రాజధాని ఢాకాలో కొత్తగా 700 కేసులు నమోదయ్యాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ తెలిపింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు, దేశవ్యాప్తంగా 179 డెంగ్యూ బారిన పడి మృతిచెందగా, 42 వేల మంది డెంగ్యూ బారిన పడ్డారని పేర్కొంది. అధిక సంఖ్యలో పిల్లలు డెంగ్యూ బారినపడి ఆస్పత్రులకు వస్తున్నారని వైద్యాధికారులు చెబుతున్నారు. బాధితులలో చాలామంది అధిక జ్వరం, దద్దుర్లు, తీవ్రమైన నిర్జలీకరణతో బాధపడుతున్నారు. ఇటువంటి సందర్భాల్లో నిర్లక్ష్యం తగదని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎబిఎం అబ్దుల్లా తెలిపారు. 2023లో దేశంలో డెంగ్యూ కారణంగా రెండువేల మంది మరణించారు. మూడు లక్షల21వేల మందికి పైగా జనం వ్యాధి బారిన పడ్డారు. డెంగ్యూ వైరస్ సాధారణంగా



మధ్య , దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని కొన్ని ప్రాంతాలు, పసిఫిక్ దీవులతో సహా ఉష్ణమండల ప్రాంతాలలో కనిపిస్తుంది. డెంగ్యూ జ్వరం లక్షణాలు దోమ కాటు తర్వాత నాలుగు నుండి 10 రోజుల తర్వాత కనిపిస్తాయి. దోమ కాటు బారినపడకుండా ఉండటమే డెంగ్యూ నివారణకు ఉత్తమమార్గమని వైద్యులు సూచిస్తున్నారు.

# కెనడాలో ఖలిస్థానీ ఉగ్రవాది ఇంద్రజీత్ సింగ్ అరెస్ట్

ఖలిస్థానీ ఉగ్రవాది ఇంద్రజీత్ సింగ్ గోసల్ కెనడా దేశంలో అరెస్టయ్యాడు. సిఖ్స్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటువాద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకడైన గుర్‌పత్వంత్ సింగ్ పన్నూకు ఇంద్రజీత్ సింగ్ సన్నిహితుడు. 2023 నుంచి గోసల్ కెనడాలో ఎస్ఎఫ్‌జే కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. అక్రమంగా ఆయుధాలు కలిగిఉండటం సహా పలు అభియోగాలపై గోసల్‌ను అట్టావాలో అదుపులోకి తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు తెలియజేస్తున్నాయి. గత ఏడాది నవంబర్‌లోనూ కెనడా పోలీసులు అతడిని అరెస్టు చేశారు. గ్రేటర్ టొరంటో ఏరియాలోని ఒక హిందూ ఆలయం వద్ద చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలో ప్రమేయం ఉందని ఆ సమయంలో ఆరోపణలు వచ్చాయి. తర్వాత షరతులతో కూడిన బెయిల్ మంజూరు కావడంతో బయటికి వచ్చాడు. ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక కొత్త అధ్యాయానికి తెరతీసేందుకు భారత్ కెనడాల మధ్య అంగీకారం కుదిరిందని ఇటీవల భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. ఈ అంగీకారంలో భాగంగా ఉగ్రవాదం, అంతర్జాతీయ నేరాలను ఎదుర్కొనేందుకు కలిసి పనిచేయాలని నిర్ణయించినట్టు తెలిపింది. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. 2023లో ఒక సిక్కు వేర్పాటువాది హత్య అనంతరం ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రెండు దేశాలు సంబంధాలను పునరుద్ధరించుకునే ప్రయత్నంలో ఉన్నాయి. అందుకే భారత్, కెనడాలు ఉపసంహరించుకున్న రాయబారులను ఇటీవల తిరిగి నియమించుకున్నాయి. అనంతరం సంబంధాల పునరుద్ధరణే లక్ష్యంగా దేశ రక్షణ సలహాదారు అజిత్ దోవల్, కెనడా భద్రతా సలహాదారు నటాలీ డ్రౌయిన్‌ల మధ్య చర్చలు జరిగాయి. జూన్‌లో



కెనడాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ ఇరు దేశాల సంబంధాలపై అక్కడి ప్రధాని మార్క్ కార్నీతో చర్చలు జరిపారు.

## స్వదేశీ ఉత్పత్తులే కొనాలి.. విక్రయించాలి

**ఢిల్లీ:** జీఎస్టీ సంస్కరణలపై దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ విడుదల చేశారు. నేటినుంచి దేశవ్యాప్తంగా 'జీఎస్టీ పొదుపు ఉత్సవం' మొదలైందని పేర్కొన్నారు. "తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు ప్రజల్లో పొదుపును పెంచుతాయి. రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, ఎంఎస్ఎంఈ తదితర అన్ని వర్గాలకు నేరుగా లబ్ధి చేకూరుతుంది. ఆర్థిక వృద్ధితోపాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయి. ప్రతి రాష్ట్రం పురోగతిని వేగవంతం చేస్తాయి. శ్లాబుల తగ్గింపు వంటి సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ సరళీకృతం, వ్యాపార నిర్వహణ సులభతరం కానున్నాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "కొన్నేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ఆదాయపు పన్నును రూ.12 లక్షల వరకు మినహాయించడం, జీఎస్టీ (%+రూ%) సంస్కరణలతో ఈ ఒక్క ఏడాదే ప్రజలకు రూ.2.50 లక్షల కోట్ల డబ్బు ఆదా కానుంది. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు స్వయం సమృద్ధి బాటలో నడవడం తప్పనిసరి. జీఎస్టీ సంస్కరణలు స్థానిక తయారీ రంగాన్ని బలోపేతం చేస్తాయి. స్వదేశీ తయారీ ఉత్పత్తులే విక్రయించాలని దుకాణదారులకు నా విజ్ఞప్తి. స్వదేశీ ఉత్పత్తులే కొనాలి.. విక్రయించాలి. పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని రాష్ట్రాలు కల్పించాలి" అని ప్రధాని మోదీ



## ట్రంప్ ఎన్నడూ ప్రధాని మోదీని వ్యతిరేకించలేదు



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ లాంటి ప్రపంచ అగ్రనేతలతో వ్యక్తిగత స్నేహం ఉందని, అందుకే ప్రధానిమోదీకి అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా ఉందని నూతన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికార యంత్రాంగం భారత్‌పై భారీ వాణిజ్య సుంకాలను విధించినప్పటికీ, భారత్–అమెరికా సంబంధాలలో ఎటువంటి విఘాతం ఏర్పడబోదని ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్‌ల స్నేహాన్ని ఉదహరిస్తూ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తన తొలి బహిరంగా సమావేశంలో పేర్కొన్నారు. భారతదేశంపై అమెరికా 50 శాతం సుంకం విధించినప్పటికీ ట్రంప్ .. మోదీ తనకు గొప్ప స్నేహితుడని చెబుతూనే ఉన్నారని, ట్రంప్ ఎన్నడూ తాను మోదీని వ్యతిరేకిస్తున్నానని చెప్పలేదని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. మోదీకి ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్ మంచి స్నేహితులేనని అందుకే ఆయన(మోదీ) అసాధ్యాలను సుసాధ్యం చేయగలరన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాల ఆధారంగా రూపొందించిన నాలుగు పుస్తకాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆవిష్కరించారు. సందర్భంగా ప్రధాని మోదీ వ్యక్తిత్వాన్ని కొనియాడారు. సమస్యల పట్ల మోదీ వైఖరిని చాలా లోతుగా ఉంటుందని, ప్రజల మనోభావాలను విస్మరించని నేత ప్రధాని మోదీ అని, ఆయన ?ప్రసంగాలు ఎంతో అర్థవంతమైనవని అన్నారు. ప్రపంచ శక్తిగా ఎదగాలనే మన ఆకాంక్ష ఆధిపత్యం ద్వారా సాధ్యంకాదని, ప్రపంచ సంక్షేమం అనే ఆలోచన ద్వారా సమకూరుతుందని భారతదేశం నిరూపించిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ మాట్లాడుతూ మన అతిపెద్ద సమస్య..ఇతర దేశాలపై ఆధారపడటమేనన్నారు. ప్రధాని మోదీ కూడా ఇదే విషయాన్ని చెప్పారన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే దార్శనికత, లక్ష్యాన్ని ప్రధాని మోదీ కలిగివుండి, ఆ దిశగా దేశాన్ని నడిపిస్తున్నారన్నారు.

## టారిఫ్‌లపై ఎందుకు స్పందించట్లేదంటే:

**ఇంటర్నెట్‌డెస్క్:** రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు మన ఎగుమతులపై అమెరికా 50శాతం సుంకాల భారం వేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఇంతవరకు భారత్ నేరుగా స్పందించలేదు. ఈ విషయమై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ప్రశ్న ఎదురైంది. దానికి ఆయన ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. "అవును ప్రభుత్వం ఇంతవరకు రియాక్ట్ కాలేదు. విశాల దృక్పథం, గొప్ప మనసు ఉన్నవారు ఏ విషయంపైనైనా వెంటనే స్పందించరు" అని బదులిచ్చారు. మొరాకో పర్యటనలో ఉన్న ఆయన.. అక్కడి ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

**పీఓకేపై కీలక వ్యాఖ్యలు..**

పాక్ ఆక్రమిత కశ్మీర్ శాంతియుతంగానే భారత్‌లో భాగమవుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. "దానంతట అదే పీఓకే మన పరిధిలోకి వస్తుంది. ఆ దిశగా అక్కడ డిమాండ్లు ఇప్పటికే మొదలయ్యాయి. ఐదేళ్లక్రితం జమ్మూకశ్మీర్‌లో భారత సైన్యాన్ని ఉద్దేశించి కూడా నేను ఇదే విషయం చెప్పాను. ఆ ప్రాంతంపై దాడి చేసి, స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం లేదని, అది మనదేనని ఆనాడు అన్నాను. మేం భారత్‌లో భాగమేనని అక్కడే ప్రజలే అంటారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదు" అని రాజ్‌నాథ్ వ్యాఖ్యలు చేశారు.

## నా రీల్స్ చూడటం తగ్గించండి సారూ..

**ఢిల్లీ:** తన రీల్స్ చూడటం ఆపండంటూ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఈవీఎంలపై రేఖా గుప్తా మాట్లాడుతున్నట్లుగా ఓ ఎడిటెడ్ వీడియోను సామాజిక మాధ్యమంలో నిన్న(ఆదివారం) కేజ్రీవాల్ షేర్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై



స్పందించిన రేఖా గుప్తా.. తన వీడియోలు, రీల్స్ చూడటం తగ్గించి.. తన సొంత పార్టీపై దృష్టి పెట్టాలంటూ కేజ్రీవాల్‌కు చురకలు అంటించారు. ఎలక్ట్రిక్ బస్ డిపోకు శంకుస్థాపన చేసిన రేఖాగుప్తా.. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ.. "నేను కేజ్రీవాల్‌కు ఒకటి చెప్పాలనుకుంటున్నాను.. దయ చేసి నా వీడియోలు, ఇంటర్వ్యూలు, రీల్స్ చూడటం తగ్గించండి" అంటూ హితవు పలికారు. కేజ్రీవాల్ పంజాబ్ ప్రజలపై దృష్టి పెట్టాలి. అత్యంత ఘోరమైన వరద విపత్తును ఎదుర్కొన్న ఆ రాష్ట్రంలో బాధితులను ఆయన ఎప్పుడూ పరామర్శించలేదంటూ ఆమె విమర్శలు గుప్పించారు. "ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలను వక్రీకరించినందుకు మీరు సిగ్గుపడాలి. మీరు 11 సంవత్సరాలు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నారు. మీరు ఢిల్లీ అభివృద్ధిపై దృష్టి సారించి ఉంటే, ప్రజలు బాధలుపడేవారు కాదంటూ కేజ్రీవాల్‌పై రేఖాగుప్తా ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీపై కూడా ఢిల్లీ సీఎం తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ గెలిస్తే అది ప్రజల తీర్పు, మేము గెలిస్తే ఈవీఎంలు హ్యాక్ అయ్యాయా? ఈ ఫార్ములా ఎక్కడ రాసుంది? అంటూ ఆమె ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఆయన చెప్పేవన్నీ అబద్ధాలే" అంటూ రేఖా గుప్తా మండిపడ్డారు.

# తెలంగాణ సంస్కృతి ప్రతి బింబించేలా బతుకమ్మ సంబరాలు చేయాలి





**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

**నారాయణపేట, సెప్టెంబర్22(సూర్యరేఖ)**తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ సంబురాలను జిల్లాలో వైభోపేతంగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ విసి హాల్ లో సోమవారం సాయంత్రం వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై బతుకమ్మ వేడుకల నిర్వహణ కోసం చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని పట్టణాలు,మండల కేంద్రాలు గ్రామాలలో బతుకమ్మ శోభ ఉట్టిపడేలా వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అందంగాము స్తాబు చేయాలని, ముఖ్యకూడళ్ళు,జన సంచారంతో రద్దీగా ఉండే ప్రదేశాలలో హోర్డింగ్స్,బతుకమ్మ నమూనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.బతుకమ్మ ఆడే ప్రదేశాలు ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని బారం బావి,కొండారెడ్డి చెరువు వద్ద లైటిం గ్స్,సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ నర్సయ్యను ఆదేశించారు.పట్టణాలు, మేజర్ పంచాయతీలలో బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద లైటింగ్, సౌండ్ సిస్టమ్ వంటి వసతులను కల్పించాలని, పరిసరాలను శుభ్రం చేయించి ఆయా ప్రదేశాలను ఆకర్ష ణీయంగా తీర్చిదిద్దాలని అన్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువులు,నీటి వనరుల వద్ద ప్రమాదాలకు ఆస్కారంలేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని,గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని పెద్ద ఎత్తున మహిళలు యువతులు బాలికలతో పాటు మహిళా ఉద్యోగులు పాల్గొనేలా చూడాలని ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు.ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగే బతుకమ్మ ఉత్సవాలలో అన్ని శాఖలు భాగస్వాములు కావాలని,ప్రతీ రోజు ఒక శాఖ తరఫున బతుకమ్మ పండుగను నిర్వహించాలని 30వ,తేదీన సద్దుల బతుకమ్మను పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు.అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ,జిల్లాలో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,ఏవో జయసుధ ఆయా శాఖల జిల్లా తదితరులు పాల్గొన్నారు.

# పాపం..మాజీ డీఎస్పీ నళిని



**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన డీఎస్పీ నళిని గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. స్వరాష్ట్రం కసం తన ఉద్యోగాన్ని సైతం వదులుకుంది. ఉద్యమంలో పాల్గొన్నందుకు నాటి ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. తాజాగా నళిని ఆరోగ్యానికి సంబంధించిన విషయం అందరినీ షాక్ కు గురిచేసింది. చావు బతుకుల మధ్య నళిని కొట్టుమిట్టాడుతోంది. ఈ క్రమంలో తన అనారోగ్యంపై ఫేస్ బుక్ లో పోస్ట్ చేసింది. తెలుగు రాష్ట్ర ప్రజలకు డీఎస్పీ నళిని బహిరంగ లేఖ ( వీలునామా/ మరణ వాంగ్మూలం)రాసింది. ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా, ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది.ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడు(3)రోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది (8)ఏండ్ల క్రితం సోకిన రుమాటైడ్ ఆర్థ్రటీస్ అనే విలక్షణ కీళ్ల జబ్బు(= ঃశ్రీనీనీట ఇఃజీనిఇవతీ+ ঃనీనివ అజీనిఇవతీ) రెండు నెలలుగా టైపాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి. తట్టుకోలేక పోతున్నాను.2018 లో ఈ జబ్బు ప్రారంభం అయినప్పుడు ఇలాంటి స్థితి యే ఏర్పడ్డపుడు,మొండి పట్టుదలతో ఏదో సాధించాలనే తపనతో హరిద్వార్ వెళ్ళి రాందేవ్ బాబా పంచకర్మ సెంటర్ లో నెలల తరబడి ఉంటూ నన్ను నేను బాగుచేసుకున్నాను. కానీ ఇప్పుడు నాకు అంత దూరం పోయేంత ఓపిక లేదు. నిరామయంలో చేరేంత డబ్బు లేదు. 25 ఏండ్ల క్రితమే నా శరీరం నాన్ స్టెరాయిడల్యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ కు సెన్సిటివ్ గా మారిపోయింది. నేను ఫార్మసిస్టు ను కూడా. కాబట్టి అలోపతి మందులకు ఎన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయో నాకు బాగా తెలుసు. కనుక 30 లోపు ఉండాల్సిన ఖీం ఫ్యాక్టర్ అత్యధికంగా 900 కు చేరినా స్టెరాయిడ్స్ వాడకుండా ఆయుర్వేదమే వాడుతూ, యోగ,ధ్యానం, వేదాధ్యయనం, యజ్ఞముల ద్వారా మామూలు మనిషిగా మీ అందరి ముందు కనిపించాను. కానీ గత కొన్ని నెలలుగా మళ్ళీ నాలో స్ట్రెస్ పెరుగుతూ వస్తుంది. దాని ప్రభావమే రకరకాల ఆరోగ్య రుగ్మతలు చుట్టుముట్టాయి. ఇంగ్లీష్ మందులను వాడక తప్పని పరిస్థితి.వాటి సైడ్ ఎఫెక్ట్స్ నా పరిస్థితిని ప్రమాద స్థాయి కి చేర్చాయి.నా గతమంతా వ్యధ భరితం. తెలంగాణ ఉద్యమ పోరాటం వల్ల నా నిలువెల్లా గాయాలే అయ్యాయి. రాజీనామా ద్వారా నాటి ప్రభుత్వం పన్నిన పద్మవ్యూహం లోంచి బయట పడితే, డిపార్ట్మెంట్ నా వెన్నులో సస్పెన్షన్ అనే బల్లాన్ని కసితీరా దింపింది. సహాయం చేసేవాడు కనిపించక, నొప్పిని భరిస్తూనే 12 ఏళ్ల అజ్ఞాతవాసాన్ని అనుభవించాను. మహర్షి దయానందుని దయవల్ల ఒక చక్కని ఆధ్యాత్మిక మార్గాన్ని కనుగొని, అందులో విశేషమైన కృషి చేస్తూ, యజ్ఞ బ్రహ్మగా వివైపిఎస్ ( వేద యజ్ఞ పరిరక్షణ సమితి)సంస్థాపకురాలుగా ఎదిగి, హిందీ అభిమానులను కూడా సంపాదించుకొని,నా దారిని రహదారిగా పూల బాటగా మలచుకున్నాను. నళిని మళ్ళీ వికసించింది.ఇలాంటి తరుణంలో నేటి అఃట అధికారంలోకి రాగానే నా ఫైల్ ను ఎందుకో తెరిచారు. నాకేదో సహాయం చేస్తానని ప్రకటన చేశారు. వారిని కలిసి నా మనసులో మాట చెప్పాను. సస్పెన్షన్ పై విచారణ చేయించి ఇన్నేండ్లు ఇవ్వకుండా ఎగ్గొట్టిన సబ్సిస్టెన్స్ అల్లోవెన్స్ లెక్కకట్టి( సుమారు 2 కోట్లు) ఇవ్వండి అని అడుగుతూ 16 పేజీల స్వీయ లిఖిత రిపోర్ట్ ను ఇచ్చాను. వీలైతే వేద విద్యా కేంద్ర స్థాపనకు గ్రాంట్ కూడా ఇమ్మని అడిగాను.( రెండోది వారి పార్టీ పాలసీ కి విరుద్ధం. నేను హిందూ కాకపోయి ఉంటే వెంటనే గ్రాంట్ శాంక్షన్ అయి ఉండేది). 6 నెలల తర్వాత నా పిటిషన్ పొజిషన్ కనుక్కుంటే చెత్త బుట్ట పాలైంది అని తెలిసింది. నా ఆఫీస్ కాపీ ని మళ్ళీ స్కాన్ చేసి పంపాను. దానిపై ఇప్పటి వరకు స్పందన లేదు.మీడియా మిత్రులకు విజ్ఞప్తి. నేను చస్తే ఎవరూ సస్పెండెడ్ ఆఫీసర్ అని రాయకండి.రిజైన్డ్ ఆఫీసర్,కవయిత్రి ,యజ్ఞ బ్రహ్మ అని నన్ను సంభోదించండి. నా శరీరానికి జరగాల్సిన అంతిమ సంస్కారం వైదికంగా జరగాలి . బ్రతుకుండగా నన్ను తెలంగాణ పోరాట విషయంలో ఏ నాయకుడు సన్మానించలేదు. నేను చనిపోయాక అంటే పోస్టుమస్ అవార్డులు, రివార్డులు ఇవ్వడానికి బయలుదేరే రాష్ట్ర నాయకులకు ఒక వినతి.బ్రతుకుండగా నన్ను పట్టించుకొని మీరు రాజకీయ లబ్ధి కోసం నా పేరును వాడుకోవద్దు.ఒకవేళ నా ఈ ప్రస్తుత దయనీయ స్థితి మీలో ఎవరో ఒకరి ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టికి చేరితే ,నాకు సరైన , ఖరీదైన వైద్యం అందితే నేను ప్రాణాపాయ స్థితి నుండి బయట పడతాను. లేదంటే . ..ఇంకా 3,4 పుస్తకాలు రచించాలని ,100 వీఐపీ యజ్ఞాలు పూర్తి చేయాలని, ఆధ్యాత్మిక కేంద్రం స్థాపించి విద్యార్థులకు శిబిరాలు నిర్వహించి సనాతన ధర్మాన్ని బోధించి వారిని ధర్మ పరిరక్షకులుగా తీర్చిదిద్దాలని, మోక్ష సాధన తీవ్రతరం చేయాలని ? ఇలాంటి నా కోరికలు ఈ జన్మలో తీరేలా లేవు. నా పేరు పై ఉన్న ఒక్కగానొక్క ఇంటి స్థలం వివైపిఎస్ కు చెందుతుంది. బ్రతుకుండగా దేశ ప్రధాని ని కలవలేక పోయాను. వారు కరుణామయులు. నా మరణానంతరం వారు నా లక్ష్య సాధన కోసం ఏమైనా ఇవ్వాలి అనుకుంటే మా వేదామృతం ట్రస్ట్ కు ఇవ్వవలసిందిగా మనవి. నా జీవితపు అంతిమ లక్ష్యమైన మోక్ష సాధనను మళ్ళీ జన్మలో కొనసాగిస్తాను అని పేర్కొంది.

# హాట్ టాపిక్‌గా కవిత వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు.. మళ్లీ హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావు గురించి ఆమె చేసిన ఆరోపణలు, అలాగే తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై వెల్లడించిన అంశాలు చర్చనీయాంశమయ్యాయి. హరీష్ రావుపై ఆరోపణలు. శనివారం మీడియాతో మాట్లాడిన కవిత, హరీష్ రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు భారీ అవినీతి చోటుచేసుకుందని ఆమె నేరుగా ఆరోపించారు. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు విషయాన్ని ప్రస్తావిస్తూ.. 2016లోనే నేను కేటీఆర్‌ను ఈ విషయంలో అలర్ట్ చేశాను, అని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తాను అప్పుడే సమస్యలను చూపించినా, నిర్ణయాలు మాత్రం పూర్తిగా కేసీఆర్ పరిధిలోనే జరిగాయని అన్నారు. ప్రతి నిర్ణయం కేసీఆర్ దేనని హరీష్ రావు పీసీ ఘోష్ కమిషన్‌కు చెప్పారనే విషయాన్ని కూడా గుర్తుచేశారు. హరీష్ రావుపై వ్యక్తిగతంగా తనకు ఎలాంటి విభేదాలు లేవని. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తప్ప మరే విషయంలోనూ నాకు ఆయనపై కోపం లేదు అని చెప్పి, తన విమర్శలు పూర్తిగా పరిపాలనా విధానాలకే సంబంధించినవని వివరించారు. కొత్త పార్టీపై కవిత వ్యాఖ్యలు. ఇటీవలి కాలంలో కవిత కొత్త పార్టీ స్థాపనపై చర్చలు ఎక్కువయ్యాయి. దీనిపై ఆమె క్లారిటీ ఇస్తూ కొత్త పార్టీ పెట్టాలా లేదా అనే అంశంపై నేను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు అని చెప్పారు. రాజకీయంగా తన తదుపరి అడుగులపై అన్ని వర్గాల వారితో చర్చలు జరుపుతున్నానని వివరించారు. ఒక వర్గం కోసం కాదు.. ప్రజలందరి కోసం పని చేయాలనుకుంటున్నాను.. బీసీ సమస్య నా మనసుకు దగ్గరైంది.. ప్రస్తుతం ఫ్రీ బర్డ్?ని.. నా ద్వారాలు తెరిచె ఉన్నాయి.. చాలా మంది వచ్చి నన్ను కలుస్తున్నారు.. నాతో టచ్?లో ఉన్న బీఆర్ఎస్ నేతల లిస్ట్ చాలా పెద్దిది అని అన్నారు. ఈ సందర్భంగా ఆమె తన తండ్రి కేసీఆర్ విధానాన్ని గుర్తు చేశారు. పార్టీ పెట్టేముందు కేసీఆర్ వందల మందితో చర్చలు జరిపారు. ప్రస్తుతం నేనూ అదే చేస్తున్నాను అని చెప్పారు. అంటే త్వరితగతిన నిర్ణయం తీసుకోవడం కంటే, పరిస్థితులను సమీక్షించి తర్వాతే నిర్ణయం తీసుకుంటానని ఆమె అర్థం చేశారు. కాంగ్రెస్‌లో చేరే ఆలోచనలేదని స్పష్టం. కవిత మరోసారి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాన్ని పూర్తిగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచన నాకు అస్సలు లేదు. కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నాకు ఫోన్ చేయలేదు. నేనూ కాంగ్రెస్‌లో ఎవరినీ అప్రోచ్ కాలేదు అని ఆమె స్పష్టంగా చెప్పారు. సస్పెన్షన్ అంశంపై వ్యాఖ్య. తండ్రి పార్టీ నుండి సస్పెండ్ అయిన తన పరిస్థితిని గుర్తుచేసుకుంటూ, తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతుర్ని నేనే అని అన్నారు. ఈ వ్యాఖ్య ద్వారా కుటుంబ రాజకీయ పరిణామాల్లో తనకు ఎదురైన కష్టాలను గుర్తు చేస్తూనే, ఆ అనుభవం తనను మరింత బలపరిచిందని సూచించారు. రాజకీయ పరిశీలన. కవిత తాజా వ్యాఖ్యలు రాజకీయ రంగంలో.. అనేక ప్రశ్నలను తెచ్చాయి. హరీష్ రావుపై అవినీతి ఆరోపణలు చేయడం ఒకవైపు బీఆర్ఎస్‌లో ఉన్న పాత విభేదాలను మళ్లీ తెరమీదకు తెచ్చింది. మరోవైపు కొత్త పార్టీ అంశంపై స్పష్టత ఇవ్వకుండా ఉంచడం,

## తెలంగాణ రైజింగ్ కోర్

## అర్బన్ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

జఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ-లొకేట్ చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## నళినికి మద్దతుగా నిలిచిన బిజెపి బృందం

-మొదటిపేజీ తరువాయి

నినాదంతో ఉద్యమానికి మద్దతు ఇచ్చి రాజీనామా చేశారన్నరు.నళిని రాజీనామా తర్వాత డిపార్ట్‌మెంట్ సస్పెండ్ చేసింది, కానీ ఇప్పటివరకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయలేదు.గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నళిని గారిని ఇబ్బందులకు గురిచేసింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ, బెనిఫిట్స్ ఇంకా రిలీజ్ చేయలేదు.నళిని గారు 16 పేజీలలో రిపోర్ట్ సబ్మిట్ చేసి పరిస్థితులను వివరించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇతర కారణాలు చెబుతూ బెనిఫిట్స్ విడుదల చేయడం లేదు. ఫలితంగా నళిని గారు మానసిక వేదనకు గురయ్యారు. ఆరోగ్యం క్షీణించింది.ఇటువంటి పరిస్థితుల్లో నళిని కి మద్దతుగా నిలుస్తూ... బిజెపి బృందం ఆమెను పరామర్శించడం జరిగింది. నళిని గారు రిటైర్మెంట్ వేతనం, ఇతర అధికారిక ప్రయోజనాలను సమాజ సేవ కోసం వినియోగిస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రిటైర్మెంట్ ప్రయోజనాలను విడుదల చేసి, ఆమెను మానసిక వేదన నుండి బయటకు తీసుకోవాలి.ఒకవేళ ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ కోరితే, ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం కలిసేలా ప్రయత్నిస్తా నన్నారు.

## రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం వేగవంతం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నుంచి బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం అంశంపై సమీక్షలో చర్చించారు ముఖ్యమంత్రి. వీలైనంత త్వరగా రూట్ మ్యాప్‌పై తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్- శ్రీశైలం హైవేలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం నుంచి వీలైనంత త్వరగా అనుమతులు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని దిశానిర్దేశం చేశారు. అక్టోబరు నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యల వివరాలను ఉన్నతాధికారులకు అందించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## సిటీలో మరో స్కైవాక్...

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో పాదచారుల భద్రత, రవాణా సౌలభ్యం కోసం మరిన్ని స్కైవాక్‌లను నిర్మించడానికి హెచ్ఎండీఏ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇప్పటికే ఉప్పల్‌లో స్కైవాక్ అందుబాటులోకి రాగా.. మెహిదీపట్నం స్కైవాక్ త్వరలోనే ప్రారంభం కానుంది. ఇదే స్ఫూర్తితో కూకట్‌పల్లి జేఎన్‌టీయూ జంక్షన్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాల్లోనూ కొత్త ప్రాజెక్టులకు హెచ్ఎండీఏ శ్రీకారం చుట్టబోతోంది.హైదరాబాద్ నగరంలో తొలిసారిగా ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ఉప్పల్ రింగ్‌రోడ్ వద్ద అత్యాధునిక స్కైవాక్‌ను నిర్మించారు. 660 మీటర్ల పొడవుతో, రూ.25 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ఈ స్కైవాక్ పాదచారులకు రోడ్డు దాటడానికి మాత్రమే కాకుండా, సాయంత్రం వేళల్లో ప్రజల సందర్శనా కేంద్రంగా కూడా మారింది. ఉప్పల్ స్కైవాక్ సక్సెస్ కావటంతో.. హెచ్ఎండీఏ మెహిదీపట్నంలో 380 మీటర్ల పొడవైన స్కైవాక్‌ను రూ.34.86 కోట్ల వ్యయంతో నిర్మిస్తోంది. డిఫెన్స్ భూముల సమస్యల కారణంగా ఈ ప్రాజెక్ట్ కొంత ఆలస్యమైనప్పటికీ.. దాని నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. మెహిదీపట్నంలో రోజూ లక్షలాది మంది ప్రయాణికులు, వాహనదారులు, పాదచారులు రద్దీగా ఉంటారు. ఈ స్కైవాక్ అందుబాటులోకి వస్తే పాదచారుల ఇబ్బందులు తొలగి, వారికి సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుంది.నగరంలో అత్యంత రద్దీగా ఉండే కూకట్‌పల్లి జేఎన్‌టీయూ జంక్షన్ వద్ద పాదచారుల ఇబ్బందులను గమనించిన హెచ్ఎండీఏ.. ఇక్కడ కూడా స్కైవాక్‌ను నిర్మించాలని నిర్ణయించింది. ఈ కొత్త స్కైవాక్ జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ నుంచి లులు మాల్ వరకు సుమారు 600 మీటర్ల పొడవుతో నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను పీపీపీ పద్ధతిలో చేపట్టాలా లేక నేరుగా హెచ్ఎండీఏ ద్వారానే నిర్మించాలా అనే విషయాలపై అధికారులు ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు సిద్ధం చేసి, నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లో ఉన్న మరో కీలకమైన రవాణా కేంద్రం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్. ఇక్కడ కూడా భారీ స్కైవాక్‌ను నిర్మించేందుకు హెచ్ఎండీఏ సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌లు పూర్తయితే హైదరాబాద్‌లో పాదచారుల భద్రత గణనీయంగా మెరుగుపడుతుంది. ఈ స్కైవాక్‌లు కేవలం రోడ్డు దాటడానికి మాత్రమే కాకుండా, నగర జీవనంలో అంతర్భాగంగా నిలిచిపోతాయి.

## రాజగోపాలరెడ్డి ఫ్రస్టేషన్ ఎందుకో...

**నల్గోండ :** కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమయం దొరికిన ప్రతిసారి తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విభజిస్తున్నారు. ప్రభుత్వ పథకాలలో అవినీతిని ఎండగడుతున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు పట్ల ఎప్పటికప్పుడు తనదైన శైలిలో విమర్శలు చేస్తున్నారు. దీని వెనుక ఉన్న ప్రధాన కారణం ఆయనకు మంత్రి పదవి ఇవ్వకపోవడమే.మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ తనకు హామీ ఇచ్చిందని.. ఆ తర్వాత దానిని విస్మరించిందని రాజగోపాల్ రెడ్డి ఇటీవల తరచూ ఆరోపిస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని ఆశ చూపి ఇలా మోసం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఆయన పరోక్షంగా పేర్కొంటున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఆయన మొహమాటం లేకుండా బయటపెడుతున్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే కీలక వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి. పదవులు ఎలాగో ఇవ్వలేదు కనీసం నియోజకవర్గం అభివృద్ధికి నిధులు అయినా ఇవ్వండి అంటూ వ్యాఖ్యలు చేశారు. పదవులు మీకే పైసలు మీకే అని కొద్దిరోజుల క్రితం అన్నాను... ఎవరినన్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి ని అన్నాను తెలుసు కదా అని కార్యకర్తలతో కోమటిరెడ్డి అన్నారు. మన మునుగోడులో నియోజకవర్గంలో రోడ్డు కాంట్రాక్టర్లకు సిసి రోడ్డు కాంట్రాక్టర్లకు ఒక్క రూపాయి నిధులు కూడా రావడం లేదు. నేను మంత్రి దగ్గర పోయి అడిగినా కూడా రాలే.. వందసార్లు తిరిగినా రాలేదు అంటూ ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లు వలిగొండ చౌటుప్పల్ రోడ్డు చేయడం లేదు... పని చేయమంటే కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించమని అంటున్నారు అన్నారు కోమటిరెడ్డ రాజగోపాలరెడ్డి. బిల్లు ఏమో నా చేతిలో లేదు...ముఖ్యమంత్రి చేతిలో ఉంటుంది. నేను ముఖ్యమంత్రిని విమర్శించలేదు.. పార్టీని విమర్శించలేదు..కానీ ప్రజలు నన్ను పని చేయమని అడుగుతున్నారు. పదవులలో మీరే ఉంటారు..పైసలూ మీరే తీసుకుంటారు. మీ నియోజకవర్గాలకు పైసలు పోతున్నాయి... కనీసం నాకు పదవి ఇవ్వనందుకు మా నియోజకవర్గానికి డబ్బులు అయినా ఇవ్వండి అని కోమటి రెడ్డి విమర్శించారు. నన్ను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేయకండి.. మునుగోడు నియోజకవర్గం సహకరించండి అంటూ విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో క్రాప్ బుకింగ్ ను వంద శాతం పూర్తి చేయాలి





**పత్తి కొనుగోళ్లకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన కల్పించాలి..**


**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్..**

**నారాయణపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)** జిల్లాలో క్రాప్ బుకింగ్ ను వంద శాతం పూర్తి చేసి,పత్తి కొనుగోళ్లకు సంబంధించి కొత్తగా ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు.సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపుదారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్ శాఖల అధికారుల సమావేశానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సారిపత్తి కొనుగోళ్లకు సంబంధించి సీసీఐ తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ గురించి జిల్లా రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖఏఈవోలదే అన్నారు.కొత్త యాప్ విధానాన్ని అమలు చేయడం ద్వారా మిల్లుల వద్ద పత్తి రైతులు నిరీక్షించే పరిస్థితి ఉండదని కలెక్టర్ తెలిపారు. గతంలో మిల్లర్లు ఎల్ 1,ఎల్ 2 ప్రకారం పత్తిని కొనుగోలు చేసేవారని,ఈ సారి ఆవిధానాన్ని రద్దు చేసి అన్ని మిల్లులలో పత్తి కొనుగోలు చేస్తే రైతులకు ఇబ్బందులు ఉండవని కలెక్టర్ చెప్పారు. ఈ సారి కౌలు రైతులు విక్రయించే అవకాశం ఉంటుంద న్నారు.అయితే కపాస్ కిసాన్ యాప్‌లో రైతులు స్లాట్ బుక్ చేసుకుంటే వారం రోజుల లోపు ఎప్పుడైనా పత్తిని మిల్లులకు తీసుకెళ్ళి విక్రయించుకోవ చ్చని ఆమె తెలిపారు

**ఆయిల్ ఫాం సాగుపై విసృతప్రచారం అవసరం..**

జిల్లాలో ఆయిల్ ఫాం సాగు గురించి రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణంపెంచేలా వ్యవసాయ,హార్టికల్చర్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్ ఫాం సాగును పెంచేందుకు అన్నిరకాల చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయని,ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సున్నితంగా హెచ్చరించారు.జిల్లాలో ఆయిల్ ఫాం సాగు జరుగుతున్న మక్తల్,మరికల్,మాగనూరు మండలాల వ్యవసాయశాఖ అధికారులతో ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం వివరాలను కలెక్టర్ అడిగి తెలు సుకున్నారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ వరి,పత్తి సాగు,దిగుబడి,కపాస్ కిసాన్ యాప్,క్రాప్ బుకింగ్ గురించి క్లుప్తంగా వివరించారు.డి.ఎస్.పి నల్లపు లింగయ్య పత్తి కొనుగోళ్ల విషయంలో గతేదాది జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకునేలా సంబంధిత ఎస్.ఐలకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో నారాయణపేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,సీపీవో యోగానంద్,జిల్లా మార్కెటింగ్ శ ఖ అధికారిని బాలమణి,ఆర్టీవో మేఘా గాంధీ,డీఎస్వో బాల్ రాజ్,సీసీఐ స్టేట్ జనరల్ మేనేజర్ ప్రజక్తా,సీసీఐ అధికారులు జిల్లాలోని అన్ని మండలాల ఏవోలు,ఏఈవోలు పాల్గొన్నారు.

# డిపిఓ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయాన్ని ముట్టడించిన గ్రామపంచాయతీ కార్మికులు




**కామారెడ్డి సెప్టెంబర్22(సూర్యరేఖ)** చాలీచాలని వేతనాలతో ఎవరు చేయలేని పనులైన మల,మూత్ర విసర్జనాలు చేసే మోరీలను డ్రైనేజీలను శుభ్రం చేస్తున్న గ్రామపంచాయతీల బాధలు వర్ణనాతీతం..మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు కందూరు చంద్రశేఖర్,తో కలిసి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు.ఏసీలలో కూర్చొని విధులు నిర్వహించే అధికారులకు గత ప్రభుత్వంలో 15, 20 రోజులు ఆలస్యంగా వేతనాలు వేస్తేనే వారు గగ్గోలు పెట్టారు. అలాంటిది చాలే చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలకు ఒకసారి వేతనాలు ఇస్తే వారు ఎలా కుటుంబాలను పోషించుకుంటారని సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేస్తుండగా కామారెడ్డి డిఎల్ పిఓ శ్రీనివాస్ అక్కడికి వచ్చి ప్రభుత్వం నుండి డబ్బులు వచ్చిన తర్వాతనే ఇస్తాం మీరు ఏం చేసినా లాభం లేదు మీరేం చేసుకుంటారో చేసుకోండి అని కార్మికులను దురుసుగా మాట్లాడారు. అధికారులకు సమాచారాన్ని అందిస్తామని చెప్పడంతో కార్మికులు ఆగ్రహానికి గురయ్యారు. పోలీసులు వచ్చి ఇక్కడ ఆందోళన చేయవద్దని కార్యాలయం బయటనే ఆందోళన చేయాలని ఐదుగురు వచ్చి మాత్రమే అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని అనడంతో సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ...రాజకీయ నాయకులు మాత్రం ఎక్కడికైనా వచ్చే ఏమైనా మాట్లాడొచ్చా అని,ఎవరు చేయలేని విధులను ఈ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్నారని అలాంటి కార్మికుల పట్ల అధికారులు దొరుకుగా ప్రవర్తించడం, దురుసుగా సమాధానం చెప్పటం ఏమిటన్నారు. దీంతో పోలీసులకు కార్మికుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న వారు ఎస్సీ,ఎస్టీ బీసీలు కావడంతోనే వారి పట్ల అధికారుల చిన్న చూపు చూస్తున్నారన్నారు.దసరా పండుగ ఉందని,జీతాలు ఇవ్వాలని కార్మికులు వేడుకున్నారు.ఒక నెల వేతనమైన ఈ నెల ఇవ్వాలన్నారు.

**ఈనెల 28 వరకు వేతనాలు ఇచ్చేలా చూస్తాం..**

**జిల్లా పంచాయతీ అధికారి మురళి**

జిల్లా పంచాయతీ అధికారి వచ్చే వరకు ఇక్కడ నుంచి మేము లేచేది లేదని కార్మికులు బిస్మించుకొని కూర్చోవడంతో అక్కడికి వచ్చిన జిల్లా అధికారి మురళి మాట్లాడుతూ..టాక్సులు వసూలు చేసుకుని వేతనాలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 32 జిల్లాలలో పరిస్థితి ఇలాగే ఉందని రాష్ట్రమంతటా వచ్చిన సమయంలోనే కామారెడ్డి జిల్లాకు వస్తాయని,అంతవరకు ఓపిక పట్టాలన్నారు. గ్రామాలలో టాక్సీల కోసం వెళ్తే ప్రజలు తిరగబడుతున్నారని కార్మికుల పేర్కొనడంతో ఒక నెల వేతనం ఈ నెల 28 వరకు ఇప్పిస్తానని కార్మికులకు మాట ఇచ్చారు. దీంతో కార్మికులు జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం ఇచ్చి వెనుక తిరిగారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాల్ నర్సు కార్యదర్శి శ్యామ్ ఉపాధ్యక్షులు అంజవ్వ బాల్నర్సు దత్తురామ్ స్వామి రవి,రాజయ్యనగర్ రామారెడ్డి,మాచరెడ్డి పాల్వంచ బిక్నూర్,బీబీపేట్ దోమకొండ లింగంపేట్ తాడ్వాయి గాంధారి మండలాల గ్రామపంచాయతీ కార్మికులు, పాల్గొన్నారు.

# అమ్మవారి ప్రత్యేక పూజలు పాల్గొన్న రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

**రాజేంద్రనగర్,సెప్టెంబర్22(సూర్యరేఖ)**అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.దేవి శరన్నవరాత్రుల సందర్భంగా డైరీ ఫార్మ్ లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో కొలువీరిన అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు.అమ్మవారికి ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన వై.శ్రీధర్ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో పూజారి సూరిబాబు,నాయకులు వేణుగోపాల్ యాదగిరి శ్రీకాంత్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ విలువైన పత్రాలను జాగ్రత్త చేయాలి..

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాల డిమాండ్**



**మణికొండ,సెప్టెంబర్22(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ కార్యాలయాన్ని నూతల భవనంలోకి మారుస్తారన్న ఊహాగానాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ కు సంబంధించిన పత్రాలను జాగ్రత్త చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాల అన్నారు.ఈ మేరకు వారు మున్సిపల్ ప్రత్యేక అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..మున్సిపాలిటీ పరిధిలో ఫైళ్లు,డాక్యుమెంట్లు, ఓసీలు, ఇంజనీరింగ్ కాంట్రాక్టర్కు సంబంధించిన ఫైళ్ళు,ఆస్తి పన్ను వివరాలు,ఐదు సంవత్సరాల కౌన్సిల్ సమావేశ కాలం,ప్రస్తుత సంవత్సర కాలంలో జరిగిన కార్యక్రమాలకు సంబంధించిన విలువైన పత్రాలను జాగ్రత్త చేయాలని అన్నారు. వేరేచోటకు తరలిస్తున్న పేరుతో ఫైళ్లు డాక్యుమెంట్లు గల్లంతయ్యే అవకాశం ఉందని వారు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కుంభగల ధనరాజ్,గుట్టమీద నరేందర్,కిరణ్ యాలాల,సంఘం శ్రీకాంత్ భానుచందర్ సుమనలిని,గోరుకంటి విఠల్,బాబురావు,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ముంచిన భారీ వర్షాలు

**పూర్తిగా దెబ్బతిన్న పత్తి పంట**

**ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించాలి:**

**బిఆర్ఎస్ నాయకులు యూసుపూర్ కప్పాడు బాబు**



**అందోల్,సెప్టెంబర్22 (సూర్యరేఖ)**ప్రజలు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల యూసఫ్ పూర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాబు అన్నారు.ఎడతెరిపి లేకుంట కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు బయటికి రావొద్దని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు దాటి ప్రాణాలను రిస్క్ లో పెట్టొద్దని అన్నారు. సాధ్యమైనంత వరకు వాగుల ప్రవాహం ఆగిన తర్వాతనే దాటాలని కోరారు.అదేవిదంగా నిలకడ లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల మండలంలోని పంటలు అన్ని పూర్తిగా పాడయ్యాయని,రైతులు చాలా నష్టపోయారని,కౌలు రైతుల పరిస్థితి ఇంకా దారుణమని అన్నారు. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు అందించాలని, కౌలు రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## శ్రీవాసవి ఆర్యవైశ్య సహాయ సహకార పొదుపు సంఘం అభివృద్ధికి కృషి..

**నూతన చైర్మన్ డాక్టర్ అనంతరం గుప్తా**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్22 (సూర్యరేఖ)** శ్రీవాసవి ఆర్యవైశ్య సహాయ సహకార పొదుపు సంఘం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని నూతన చైర్మన్ డాక్టర్ అనంతరం గుప్తా అన్నారు. సోమవారం కాటేదాన్ శివరాంపల్లి సంఘం నూతన చైర్మన్ కు డాక్టర్ మాజీ చైర్మన్ సోమ శ్రీనివాస్ గుప్తా బాధ్యతలు అప్పగించారు. అంతేకాకుండా వైస్ చైర్మన్ గా వెంకటరమణగుప్తాను కోశాధికారిగా బచ్చు అంజయ్య గుప్తులను నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సహాయ సహకార పొదుపు సంఘం అభివృద్ధికి అన్ని విధాల సర్వ చూపడం జరుగుతుందని వివరించారు.నూతన కమిటీ సభ్యులు ఈ మేరకు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీవాసవి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి భద్రయ్య గుప్తా,సంఘం మాజీ అధ్యక్షులు రంగా ప్రభాకర్ గుప్తా(డైరెక్టర్),ఉరే శ్రీనివాస్ గుప్తా,అర్థం లక్ష్మయ్య గుప్తా,వీర బొమ్మ సురేష్ గుప్తా,సిరంగి బుచ్చయ్య గుప్తా,శ్రీరాములు,కలకొండ రామలింగయ్య గుప్తా,కుంచకూరి పుల్లయ్య గుప్తా,డైరెక్టర్స్ సోమ అశోక్ గుప్తా, గంగోలి వెంకటేష్,చెవ్వ వెంకట కృష్ణ, పానుగంటి శేఖర్ గుప్తా,ఉప్పల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని ప్రజలకు కమ్యూనిటీ హాల్,పార్కు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలి







**మంత్రి శ్రీధర్ బాబుని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** మేడ్చల్ జిల్లా ఇంఛార్జి ఐటీ,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబుని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థలాన్ని రక్షించి ప్రజా ఉపయోగ కోసం వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నేహ్రూనగర్ కాలనీకి ఎదురుగా,ఎన్ఎఫ్ సి కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న టి ఎస్ ఐ సి సికీ సంబంధించిన మల్లాపూర్ గ్రామ సర్వే నెం 44, 45 లోని ఎన్ఎఫ్ సి వారు వదిలినటువంటి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాలను కబ్జాలకు గురవుతున్నదని,స్థలాన్ని అప్పట్లో టీఎస్ఐఐసి మౌలాలి ఐలా వారికీ ప్రభుత్వం వారు అప్పగించడం జరిగిందని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు పార్కును అభివృద్ధి చేస్తే,స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందని,స్థానిక ప్రజల కోరిక మేరకు తమరిని కోరడమైనదని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఎన్ఎఫ్ సి అనుకోని కడుతున్న ప్రహరీగోడని ఆపాలని కోరారు.వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్,రాచకొండ సీపీలకు ఫోన్ చేసి పనులు ఆపాలని ఆదేశించడం జరిగింది. సానుకూలంగా స్పందించడంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మంత్రి శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోదాసు లక్ష్మినారాయణ,నాగరం బాబు దుర్గయ్య బాలునాయక్ శంకర్ నాయక్,రవి గంగాధర్ రమణ,బస్తీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు






**ఉప్పల్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** దేవి నవరాత్రుల సందర్బంగా ఉప్పల్ మహంకాళి దేవాలయం పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ మహంకాళి దేవాలయం ఛైర్మెన్ తెల్కల మోహన్ రెడ్డి,ఈగ ఆంజనేయులు భాస్కర్ గుమ్మడవెల్లి కృష్ణ,మంద మురళి కృష్ణారెడ్డి అన్నపురెడ్డి కృష్ణారెడ్డి,కన్యమైన నరేష్,షాగా శేఖర్ కర్ణ ముదిరాజ్,గౌరిగ బీరప,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పోరేటర్ బన్నాల గీతప్రవీణ్**




**ఉప్పల్,సెప్టెంబర్22(సూర్యరేఖ)**అనారోగ్యంతో హాస్పిటల్లో అడ్మిట్ అయిన చిల్కానగర్ డివిజన్ లోని గణేష్ నగర్ నివాసులు మల్లేష్,సంధ్యలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో హాస్పిటల్ కి ఆయన ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి యోగ క్షేమాలు తెలుసుకొని వారికి కార్పొరేటర్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది.అనంతరం మల్లేష్,సంధ్యాలకి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని వారికి ధైర్యం చెబుతూ ఆభయం ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్ చర్యలశ్రీనివాస్,శ్యామ్,బంటి,తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలు పేద,మధ్యతరగతి వర్గాలకు డబుల్ బొనాంజా

**దేవర శ్రీనివాస్**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తీసుకున్న నిర్ణయంతో తాజా జీఎస్టీ మార్పులను"కొత్త తరం సంస్కరణలు"గా భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ అభివర్ణించారు.గుడిమల్కాపూర్ వ్యవసాయ పులా మార్కెట్లో వ్యాపారులకు మిఠాయిలు తినిపించి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ జీఎస్టీ మార్పులతో పెద,మధ్యతరగతి ప్రజలకు పొదుపు పెరుగుతుందని యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయని,భారత ఆర్థిక వ్యవస్థ మరింత వేగంగా ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు.ఈ మార్పులు ఎంఎస్ఎంఈ రంగానికి పెద్ద లాభం చేకూరుస్తాయని,తద్వారా పెట్టుబడులు పెరగడం,వ్యాపారం సులభతరం కావడం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ మరింత బలోపేతం అవుతుందని దేవర శ్రీనివాస్ పేర్కొంటూ స్వదేశీ ఉద్యమానికి కూడా పిలుపునిచ్చారు.భారత ఉత్పత్తులను ప్రోత్సహించాలని,ఈ ఉద్యమంలో రాష్ట్ర,దేశ ప్రజలు కూడా భాగం కావాలని ఆయన కోరారు.ఈ సంస్కరణలు పేద,మధ్యతరగతి వర్గాలకు డబుల్ బొనాంజా అని దేవర శ్రీనివాస్ అభివర్ణించారు.

## దుర్గమాత కలశ ప్రతిష్టాపన కార్యక్రమం..



**నిజాంపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ శ్రీతిరుమల స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయంలో దుర్గామాత కలశ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టామని ఆలయ పురోహితులు వెంకటరమణ శర్మ అన్నారు.ప్రతి సంవత్సరం దుర్గామాత నవరాత్రుల సందర్భంగా మొదటిరోజు కలశం ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టి తొమ్మిది రోజులపాటు పూజల అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి,డైరెక్టర్లు బాజా రమేష్,కాకి రాజయ్య,సంగెపు నారాయణ,పాల్గొన్నారు.

## రైతులకు యూరియా బస్తాల పంపిణీ..



**నిజాంపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో 540 యూరియా బస్తాల లోడ్ రావడంతో రైతులు క్యూ లైన్ లో నిలబడి యూరియా బస్తాలను తీసుకున్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు యూరియా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టోకెన్ ద్వారా రైతుకు ఒక యూరియా బస్తాను అందించామన్నారు.వరి పంటకు చివరి దశలో యూరియా మోతాదులో చల్లుకోవాలని ఎక్కువగా చల్లుకున్నట్లయితే వరి పంటలో చీడపీడలు పెరిగి పంట ఖరాబ్ అయ్యే అవకాశం ఉందని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీలత,తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, భాజా రమేష్,బొమ్మన మల్లేశం,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మవద్దు..

**మున్సిపల్ కమిషనర్ రమేష్**



**బెల్లంపల్లి,సెప్టెంబర్22(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో రహదారుల విస్తరణ పనులు పూర్తి శ్రద్ధతో,ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని జరుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రజల సహకారం అత్యంత అవసరమని మున్సిపల్ కమిషనర్ రమేష్ సూచించారు.కొందరు స్వార్థ దళారులు రహదారి విస్తరణ పరిధిని తగ్గిస్తామని, చెప్పి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్టు సమాచారం ఆయన దృష్టికి వచ్చింది.ప్రజలు అలాంటి వంచకులను నమ్మి మోసపోకుండా ఉండాలని కమిషనర్ స్పష్టంగా చెప్పారు.రహదారి విస్తరణ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరుగుతుందని,ఎవరూ స్వయంసేవనలో డబ్బులు వసూలు చేయలేరని కమిషనర్ రమేష్ వివరించారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే మునిసిపల్ కార్యాలయం లేదా పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.పట్టణ అభివృద్ధికి, రహదారుల విస్తరణ ప్రాజెక్ట్ ప్రజలకే లాభదాయకమని ఆయన చెప్పినట్లే, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగంగా సహకరించాలి..కమిషనర్ రమేష్ నేతృత్వంలో పనులు సమర్థవంతంగా, పారదర్శకంగా జరుగుతున్నాయి అని స్థానికులు గుర్తించారు. ప్రజలు ప్రభుత్వ ప్రక్రియలకు అనుగుణంగా సహకరిస్తే రహదారుల విస్తరణ సజావుగా పూర్తి అవుతుందని కమిషనర్ రమేష్ తెలిపారు.

# రామంతపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు మౌఖిక గర్భాశయ,స్థన క్యాన్సర్ పరీక్షలు





పాల్గొన్న హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్

**ఉప్పల్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో అక్టోబర్ 2 వరకు15 రోజుల పాటు కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వస్త్ నారి -సశక్త్ పరివార్ కార్యక్రమం వెంకట్‌రెడ్డినగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ లో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా 150 మంది మహిళలకు మౌఖిక,గర్భాశయ,స్తన క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్,ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల కుటుంబ సంక్షేమశాఖ సీనియర్ రీజినల్ డైరెక్టర్ మేడోజు అనురాధ,జిల్లా వైద్యాధికారి డాక్టర్ పద్మజ,డాక్టర్ మల్లేశ్వరి,ఆరోగ్యం కుటుంబ సంక్షేమం డాక్టర్ పర్వీన్ సుల్తానా,డాక్టర్ గీత,పిహెచ్ సి డాక్టర్ ప్రియ,తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా భారీ వర్షం..




**నిజాంపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)**మండల వ్యాప్తంగా సోమవారం ఈదురు గాలులు, ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది.దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి.ప్రతిరోజూ కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పగలు ఉక్కపోత,రాత్రి వర్షం ప్రజలను వేధిస్తున్నాయి.అయితే,ఈ వర్షం పంటలకు అనుకూలంగా ఉండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అలాగే రోడ్లపై ఆరబెట్టిన మొక్క జొన్న పంట పూర్తిగా తడిసిపోవడంతో మరికొందరు రైతులు ఆందోళన చెందుతున్నారు.వర్షం పడిందని మురవాలా పంట నష్టం వాటిల్లని ఏడవాల అనే పరిస్థితుల్లో రైతులు ఉన్నారు.

## హనుమాన్ బస్తీలో ఘనంగా శ్రీదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల ఆరంభం..



**బెల్లంపల్లి,సెప్టెంబర్22(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీలో భవానీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో శ్రీదుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. మంగళహారతులు,బ్యాండ్ చప్పుళ్లు,బాణాసంచా నడుమ బస్తీ ప్రజలు అమ్మవారిని స్వాగతం పలికారు.అమ్మవారు శక్తి స్వరూపిణిగా,సర్వమంగళ కరతరంగా,భక్తులకు ఆరాధనీయురాలిగా భావించబడుతూ,ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాలలో ఘనంగా ఆరాధించబడుతున్నారు.పెద్ద ఎత్తున బస్తీ మహిళలు,భక్తులు సమకూరి దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను కన్నుల పండువగా ప్రారంభించారు. దుర్గాదేవి శత్రు సంహారిణి, భక్తుల రక్షకురాలిగా ప్రసిద్ధి పొందారు.అమ్మవారి కరుణ కలిగితే సర్వదుఃఖాలు తొలగి సుఖశాంతులు కలుగుతాయని విశ్వాసంతో ప్రజలు భారీగా పాల్గొని దర్శనాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్,కమిటీ సభ్యులు తిరుపతి,అనుదీప్ పటేల్,రాజు,క్రాంతి వంశీ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మాధారం గ్రామంలో “స్వచ్ఛ హిసేవ”..అవగాహన కార్యక్రమం






**హైదరాబాద్,సెప్టెంబర్22(సూర్యరేఖ)**ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరం 5వ రోజు సోమవారం మాధారం గ్రామంలో “స్వచ్ఛ హి సేవ” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాలంటీర్లు గ్రామంలోని ప్రజా స్థలాలు, పంచాయితీ కార్యాలయం పరిసరాలు,వీధులు మరియు దేవాలయ ప్రాంగణాలను శుభ్రం చేసి పరిశుభ్ర వాతావరణాన్ని సృష్టించారు.ప్రజల్లో పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే గ్రామ ప్రజలకు ఓటరు నమోదు,డిజిటల్ పేటెంట్లు,బాలికల రక్షణ,విద్యలో కొనసాగింపు ప్రాముఖ్యత వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు.ముఖ్యంగా స్కూల్ డ్రాప్‌అవుట్ల తగ్గింపుపై ప్రజలకు తల్లిదండ్రులకు వివరించి విద్య యొక్క విలువను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం.ప్రశాంత్ పాల్గొని విద్యార్థి వాలంటీర్లతో కలిసి శ్రమదానం చేశారు. ఆయన మాట్లాడుతూ... పరిశుభ్రతతో పాటు విద్య,ఓటరు అవగాహన, బాలికల రక్షణ వంటి అంశాలు సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాలను అభినందించి విద్యార్థుల సేవా భావాన్ని ప్రశంసించారు.

# కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలి



**రామాయంపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)**రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మాధవి సూచించారు.సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆమె తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ...కళాశాలకు విద్యార్థులు రెగ్యులర్గా వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు సైతం ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందన్నారు. కళాశాలకు రాని విద్యార్థులు వచ్చే విధంగా చూడాలన్నారు.ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన ఫలితాలు సాధించే విధంగా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించాలన్నారు. ప్రస్తుతం అడ్మిషన్ ప్రక్రియ పూర్తయినందున విద్యార్థులకు స్టడీ అవర్స్ తీసుకోవాలని చెప్పారు. సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

# శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

తొలి రోజు శ్రీబాలా త్రిపుర సుందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు..



**ఉప్పల్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** రామంతపూర్ మెయిన్ రోడ్ లోని శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో దేవి శరన్నరాత్రులు ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు సోమవారం శ్రీబాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. వినాయక పూజతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ బండారు వెంకట్రావు తెలియజేశారు. మంగళవారం అమ్మవారు శ్రీమహేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు.శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.పెద్ద ఎత్తున భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.

## దేన్నైనా తట్టుకోనెలా ఉత్తమంగా తీర్చిదిద్దాలి..

సాయినాథ్ యాదవ్ కు స్పోర్ట్,బ్యాడ్జ్,టై,అందజేసిన బీసీ సంఘం మండల అధ్యక్షులు రవికుమార్..






**షాద్ నగర్,సెప్టెంబర్ 22 (సూర్యరేఖ)** దేన్నైనా తట్టుకోనెలా కరాటే విద్యలో విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని బీసీ సంఘం మండల అధ్యక్షులు రవికుమార్ సూచించారు.యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థని ఇండియా ఆర్గనైజేషన్ (ఏఐఓ)తో వినీలానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రం,అధికారికంగా ప్రకటించిన (డబ్ల్యు కేఎఫ్) సర్టిఫికెట్ గుర్తించి పాస్పోర్ట్, బ్యాడ్జ్,టై, మాస్టర్ సాయినాథ్ యాదవ్ డిప్యూటీ ఆర్గనైజర్ అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని,ఇప్పటి నుంచి మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. స్టూడెంట్స్ ను కరాటే విద్యలో ప్రవీన్యులుగా తీర్చిదిద్దాల్సిన భాద్యత మరింత పెరిగిందని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కియో అధ్యక్షుడు భరత్ శర్మ,కియో నేషనల్ సభ్యుడు మరియు న్యాయవాది కీర్తనసార్ హాజరయ్యారు.వారి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు రవికుమార్,మహబూబ్ నగర్ హరిఓం ఎంటర్ప్రైజెస్ అధినేత రాజు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.

# బతుకమ్మ దసరా సెలవుల్లో అప్రమత్తంగా ఉండండి

సీఐ హనోక్ విజ్ఞప్తి



**బెల్లంపల్లి,సెప్టెంబర్ 22(సూర్యరేఖ)** రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఈ నెల22నుండి అక్టోబర్ 4వరకు ప్రభుత్వ సెలవులు ప్రకటించబడ్డాయి.ఈ నేపథ్యంలో ప్రజలు,ఉద్యోగులు తమ స్వగ్రామాలకు పెద్ద ఎత్తున వెళ్లే అవకాశం ఉన్నందున ఇళ్ల భద్రత విషయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని బెల్లంపల్లి పట్టణ పోలీసుశాఖ అధికారి సీఐ.హనోక్ సూచించారు. సెలవులు వస్తున్న తరుణంలో ఇళ్లు ఖాళీగా ఉండే అవకాశాన్ని దొంగలు వినియోగించుకోవచ్చని ఆయన హెచ్చరించారు. బంగారం,వెండి నగలు,నగదు,ఇతర విలువైన వస్తువులను ఇంట్లో నిర్లక్ష్యంగా వదిలేయకుండా సురక్షితమైన ప్రదేశాల్లో భద్రపరచాలని విజ్ఞప్తి చేశారు.ఇంటికి తాళం వేసే ముందు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని,సమీప బంధువులు లేదా పొరుగువారికి కూడా సమాచారం ఇవ్వడం మంచిదని సూచించారు.ప్రజల అప్రమత్తతే గృహ భద్రతకు ప్రధానమైన రక్షణ అని సీఐ హనోక్ స్పష్టం చేశారు.మన ఇళ్లను మనమే కాపాడుకోవాలని, పండుగల ఆనందం కోసం స్వగ్రామాలకు వెళ్ళేటప్పుడు నిర్లక్ష్యం చేస్తే దొంగలకు అవకాశం కల్పించినట్టే అవుతుందని అందువల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఆయన సూచనల ప్రకారం ఇల్లు తాళం వేసే ముందు బంగారం,వెండి నగలు,నగదు వంటి విలువైన వస్తువులను భద్రపరచాలి,పొరుగువారికి సమాచారం ఇవ్వడం ద్వారా అప్రమత్తంగా ఉంచాలి, సెలవుల ప్రయాణం సురక్షితం కావాలంటే ముందుగా ఇల్లు సురక్షితం కావాలి అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి, బతుకమ్మ దసరా పండుగలను ఆందోళన లేకుండా ఆనందంగా జరుపుకోవాలంటే బయలుదేరే ముందు భద్రతా చర్యలు తప్పనిసరి.పండుగల సందడి ఎవరికి ఇబ్బంది కలగకుండా అందరూ జాగ్రత్తలు తీసుకుని భద్రతా చర్యలను పాటించాలని సీఐ హనోక్ ప్రత్యేకంగా కోరారు.

## కేశంపేట్ మండలం నూతన తాహసిల్దార్ గా రాజేందర్ రెడ్డి..

**సన్మానించిన మాజీ జడ్పీటీసి విశాల శ్రావణ్ రెడ్డి**



**షాద్ నగర్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** కేశంపేట్ మండల తహసీల్దార్ గా నూతనంగా నియమితులైన రాజేందర్ రెడ్డిని కేశంపేట్ మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సన్మానించిన వారిలో కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

## నూతన ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా గోండ కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక..



**కొల్చారం,సెప్టెంబర్ 22(సూర్యరేఖ)**కొల్చారం మండలంలోని రంగంపేట నూతన ముదిరాజ్ సంఘం కమిటీని సోమవారం రంగంపేట సొసైటీ ఆవరణలో ముదిరాజ్ సంఘం నాయకులు నూతన అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రంగంపేట ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షునిగా గొండ కృష్ణ,ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులుగా ఉసికె సుధాకర్,ఎంబరి శంకర్,దీక్షితుల ప్రసాద్, కార్యదర్శిగా బొగ్గుల సుదర్శన్,కోశాధికారిగా ఊరడి విజయ్,సలహాదారులు ఊరడి మల్లేశం,ఎంజాల శ్రీనివాస్,బొగ్గుల అమరేందర్,పసుల మల్లికార్జున్, ముల్లెల రుక్మిష్,బొగ్గుల మల్లేశం,ముల్లెల ఆంజనేయులు,గొండ బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి యువతి బారాది లావణ్యకు బి.ఈ.ఎస్.టి ఇన్నోవేషన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్



**శంకర్‌పల్లి,సెప్టెంబర్22(సూర్యరేఖ)**ఆంధ్రప్రదేశ్ లోని భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వారు శంకర్‌పల్లి పట్టణానికి చెందిన బారాది లావణ్యకు సోమవారం హైదరాబాద్ లో డాక్టరేట్ అందజేసింది. గణిత శాస్త్రంలో ఆమె సమర్పించిన ఫినైట్ ఎలిమెంట్ అనాలిసిస్ ఆఫ్ కన్వెక్టివ్ హీట్ అండ్ మాస్ ట్రాన్ ఫర్ ఆఫ్ కాపర్ ఆక్సైడ్ – వాటర్ నానోఫ్లూయిడ్ త్రూ ఛానెల్స్ విత్ గ్రూవ్ అనే పరిశోధనాత్మక గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు. ప్రస్తుతం ఆమె బేగంపేటలో సెంట్.ఫ్రాన్సిస్ డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కాలేజీలో గణిత శాస్త్ర లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తుండగా బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.


## వరిగుంతంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు..

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి దంపతులు..**



**కొల్చారం,సెప్టెంబర్ 22 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో శ్రీవన దుర్గదేవి నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా కొల్చారం మండలం మాజీ జెడ్పిటిసి దంపతులు మేఘమాల సంతోష్ కుమార్ శ్రీవనదుర్గ దేవి అమ్మవారికి విగ్రహ ప్రతిష్ట,మంగళ హారతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమ్మవారు శక్తి స్వరూపినిగా, సర్వ మంగళ కరాతరంగా భక్తులు ఆరాధనీయులుగా భావించబడుతూ ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలలో గ్రామ ప్రజలంతా ఘనంగా ఆరాధించబడుతున్నారని వారు తెలిపారు. వనదుర్గదేవి దయతో గ్రామ ప్రజలు,పాడిపంటలు, పశువులు,చల్లగా వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పెద్దలు,చిన్నలు యువజన సంఘన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదుర్గా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





**పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** హైదరాబాద్ భాగ్యనగరంలో అత్యంత శోభాయ మానంగా ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ పక్కన వెలుగుగుట్ట దేవాలయంలో ఆజగన్మాత శ్రీదుర్గా పరమేశ్వరి అమ్మవారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు ఒక అలంకరణతో భక్తులకు దర్శనం ఇస్తున్నారు.ఈ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మొదటి రోజు శ్రీదుర్గా పరమేశ్వరి అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో అత్యంత కన్నుల పండుగగా భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం గణపతి పూజ పుణ్యాహవాచనం,అమ్మవారికి పంచామృత అభిషేకం దుర్గసూక్తం,శ్రీసూక్తంతో మహాభిషేకం బాలా త్రిపుర సుందరి అలంకారంఅ, సుహాసినిలచే కుంకుమార్చన,16 రకాల హారతులు మరియు మహా మంగళహారతి మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల మధ్య కన్నుల పండుగ జరిగింది.తదనంతరము చండీ హోమము పేద పండితులచే నిర్వహించడం జరిగింది.అనంతరం మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది.అలాగే సాయంత్రం 6 గంటలకు శ్రీచక్రానికి బిల్వార్చన మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ ఎనిమిది గంటలకు ఊంజల్ సేవ దేవాలయ అర్చక సిబ్బందిచే నిర్వహించడం జరిగినది.ఈ విశేషమైన కార్యక్రమాలకు ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి కార్పొరేటర్ దేవేందర్ రెడ్డిలు విచ్చేసి అమ్మవారి ఆర్థిక సేవలో పాలు పంచుకోవడం జరిగినది. ఈ కార్యక్రమాలకు దేవాలయ అర్చక సిబ్బందితో పాటు దేవాలయ కార్యనిర్వాహణాధి కారి మరియు కమిటీ చైర్మన్ జని రఘు కురుమ సభ్యులు మురళీకృష్ణ శ్రీకాంత్ రెడ్డి విజయకుమార్ ధర్మకర్తలు గొరిగే మల్లేష్ కురుమ, కొండ్ర హనుమంత కురుమ బర్లా కృష్ణ నాగమణి, లక్ష్మికళ్యాణం గీతరాణి నవీన్ సంతోష్ శ్రీనివాస్ రుకమాపాల్ రెడ్డి వేమారెడ్డి చిత్తరాంజనరెడ్డి సునీత మంజుల,దాతలు విజయ్ కుమార్ సురేష్ బాబు, రాజకుమార్ పాండే ప్రకాష్ దంపతులు విశేషమైన భక్తులు నడుమున కార్యక్ర పూర్తి అయ్యాయి. మంగళవారం అమ్మవారు పంచముఖ గాయత్రి అలంకారంలో దర్శనం ఇవ్వనున్నారు.

## మూసీ పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ఠాకూర్ జీవన్ సింగ్.



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్22(సూర్యరేఖ)**భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరిక దృష్ట్యా కార్వాన్ నియోజకవర్గంలోని మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా వారి నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఠాకూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని డివిజన్లల్లో పురాతన మట్టి గోడలు,మట్టి మిద్దెలు,మరియు కూలి పోయేందుకు సిద్దంగా ఉన్న ఇళ్ళలో నివాసముంటున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,లేదా ప్రత్యమ్నాయం చూసుకోవాలని సూచించారు.ముఖ్యంగా లోతట్టు మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. యువత ఈత కొట్టేందుకు కాలువలు,చేరువుల వద్ద నీటిలోకి దిగవద్దని,వర్షం కారణంగా విద్యుత్తు స్తంభాలు,ట్రాన్స్ ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉన్నందున వాటికి దూరంగా ఉండాలని కోరుతూ,వాటికీ దగ్గరగా వేళ్ళి ప్రమాదం భారిన పడకూడదని హెచ్చరించారు.

# వకీల్ సాబ్ మహిళా న్యాయవాదుల పట్ల చాలా హుందాగా గౌరవంగా ఉండేవారు

**సబియా సుల్తానాను సన్మానించిన కేశంపేట మండల మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**




**షాద్ నగర్,సెప్టెంబర్ 22 (సూర్యరేఖ)** దివంగత న్యాయవాది(వకీల్ సాబ్)తాండ్ర వీరేందర్ రెడ్డి అంటే షాద్ నగర్ న్యాయవాద బార్ అసోసియేషన్ సభ్యులకు ఒక ప్రత్యేకమైన అభిమానం గౌరవం ఉండేదని ఆయన మహిళా న్యాయవాదుల పట్ల చాలా హుందాగా గౌరవంగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. మహిళ న్యాయవాది సబియా సుల్తానా..ఫోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన మహిళ న్యాయవాది సబియా సుల్తానాను మాజీ జడ్పీటీసీ సభ్యురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు ప్రత్యేకంగా కలుసుకొని శాలువాతో సన్మానించి సత్కరించి,పూల మొక్కను అందించారు.ఈ సందర్భంగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా మాట్లాడుతూ వకీల్ సాబ్ జూనియర్ న్యాయవాదులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు మరియు ప్రోత్సాహం అందించేవారన్నారు. దివంగత సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి అంటే తనకు ఒక ప్రత్యేకమైన అభిమానమని అన్నారు.న్యాయరంగంలో నిష్ణాతులైన వీరేందర్ రెడ్డి ఎప్పుడూ మంచి మంచి సలహాలు ఇచ్చే వారిని,ఒక పెద్ద మనిషిగా హుందాతనంగా వ్యవహరిస్తూ అందరి పట్ల గౌరవంగా ఉండే వారని,తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డిలు తనను సన్మానించడం పట్ల నిజంగా వీరేందర్ రెడ్డినే సన్మానించినట్టు ఉందని సంతోషపడ్డారు.ఈ అద్భుత క్షణాలు జీవితంలో మరువలేనివని తనను సన్మానించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బాలాత్రిపుర సుందరిదేవి అవతారంలో దుర్గమ్మ

**ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రులు..**
**ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ మాజి చైర్మన్ నరేందర్,మలగారి సత్యనారాయణ..**
**చేగూరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో 28వ వార్డులో నాలుగోసారి దేవి శరన్నవరాత్రులు..**




**షాద్ నగర్,సెప్టెంబర్ 22 (సూర్యరేఖ)** షాద్ నగర్ మున్సిపాలిటీ 28వ వార్డు గాంధీనగర్ కాలనీలోని మున్సిపల్ గ్రౌండ్ లో మాజీ వార్డు సభ్యుడు చేగూరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో వరుసగా నాలుగోసారి దేవి శరన్నవరాత్రు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పలువురు భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వరుసగా నాలుగోసారి దేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్న చేగూరి వేణుగోపాల్ ను కాలనీవాసులు అభినందించారు.ప్రతిరోజు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చేగూరి వేణుగోపాల్ తెలిపారు.పూజా కార్యక్రమంలో మలగారి సత్యనారాయణ మిర్యాణం ప్రదీప్, అంతటి కోటిలింగం గౌడ్,శేరి శ్రీనివాస్ రెడ్డి, అమరలింగేశ్వర ప్రవీణ్,ఏ.అభిలాశ్,రెడ్డి రమేష్,ఏ. సాగర్, సాయి చరణ్ శ్రీకాంత్ మహిళలు చంద్రకళ, వి.రేఖ ఎస్.మంజుల హైమా,రెడ్డి శారద, గొంగళ్ల పార్వతమ్మ కాలనీ వాసులు మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి నిలువెత్తు నిదర్శనం మన బతుకమ్మ పండుగ

## తరతరాల నాటి నుంచి మహిళలను ప్రత్యేకంగా గౌరవించే సంస్కృతి మనది..

## కొండారెడ్డి పల్లిలో బీఆర్ఎస్ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ..

## హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్





**షాద్ నగర్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిలువెత్తు నిదర్శనం అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.సోమవారం కొండారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ మహిళలకు ఉచితంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు.తరతరాల నాటి నుంచి మన తెలంగాణ ప్రాంతాల మహిళలకు ప్రత్యేకంగా గౌరవించుకోవడం మన సంప్రదాయం,మన గౌరవానికి సూచిక అని ముఖ్యంగా బోనాలు,బతుకమ్మ పర్వదినాలలో మహిళలను ఆరాధిస్తూ బోనం రూపంలో బతుకమ్మ రూపంలో పూజలు చేస్తామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర పర్వదినాలలో ముఖ్యమైన దసరా పండుగ రోజు తెలంగాణ ఆడపడుచులంతా సంతోషంగా బతుకమ్మ సంబరాలను జరుపుకోవాలని ఆకాంక్షతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఆడపరచుకు ఉచితంగా బతుకమ్మ చీరలు అందజేశారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరమే మన ప్రాంత పర్వదినాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు.ఎక్కడైతే మహిళలు సంతోషంగా స్వేచ్ఛగా ఉంటారో ఆ ప్రాంతంలో లక్ష్మీ కళకళలాడుతుందని,దేవతలు సంచరిస్తారనే నానుడి ఉందని గుర్తు చేశారు.గ్రామ మహిళల సంతోషం కోసం ప్రేమ్ కుమార్ గౌడ్ సొంత ఖర్చులతో బతుకమ్మ చీరలను ఉచితంగా అందజేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ ఈట గణేష్,మాజీ జడ్పీటీసీ నర్సింగరావు,మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, కేశంపేట్ మాజీ సర్పంచ్ వెంకటట్ రెడ్డి, శ్రీశైలం గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ కుమార్ పాపిరెడ్డి కూడా మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ తోట ఆంజనేయులు అల్వాల సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్,సీనియర్ నాయకులు వాజిద్ మాజీ కోఆప్షన్ నెంబర్ జమాల్ ఖాన్ పీఏసిఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ పి.అంజిరెడ్డి,మాజీ ఎంపిటిసిలు బాలరాజ్ నవీన్ వెంకటేష్ దశరథం యాదయ్య, శ్రీను రాజు రామ్ రెడ్డి,కంచుకోట బాలరాజు తదితరులు మరియు గ్రామ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ మిత్ర బృందం ఉదయ్ కుమార్, దశరథం అరవింద్ శేఖర్ రామకృష్ణారెడ్డి శ్రీశైలం లింగం రాములు ఆసిఫ్ శ్రీశైలం యాదవ్,శ్రీకాంత్ గౌడ్ కర్ణాకర్ ఆగం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** కార్వాన్ చౌరస్తాలోని శ్రీదర్బార్ మైసమ్మ దేవాలయం ప్రక్కన అమ్మవారి మండపం నెలకొల్పి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కార్వాన్ ధార్మిక్ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తామని ఉత్సవకమిటీ అధ్యక్షులు నాతి మురళి కృష్ణగౌడ్,ప్రధాన కార్యదర్శి ఆకుల గోవర్ధన్,లు విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నవరాత్రి ఉత్సవాలు సోమవారం రాత్రి 8 గం.లకు అమ్మవారి ఘటస్థాపనతో అక్టోబర్ 2వ తేదీ గురువారం విజయదశమి పర్వదినాన దసరా సమ్మేళనం అనంతరం అమ్మవారి నిమజ్జనం వరకు ఉత్సవాలు నిర్వహించనున్నామని అన్నారు.ఈ ఉత్సవాలలో భాగంగా ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే మాతా వైష్ణవి దేవి విశాల జాగరణ కార్యక్రమం 26 తేది శుక్రవారం రాత్రి గం 9గం15 నిలకు ప్రారంభవుతుందని మరియు 28వ తేది ఆదివారం రోజున మధ్యాహ్నం 1 గం.ల నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.అదే విధంగా 30వ తేది మంగళవారం రోజున దుర్గాష్టమి పురస్కరించుకొని శాంతి యజ్ఞము నిర్వహిస్తున్నామన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నామన్నారు.



# సదరం క్యాంప్ ఏర్పాటు అభినందనీయం

**రంగారెడ్డి జిల్లా ఎన్పీ ఆర్డీ అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి**

**దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా..**

**త్వరలో సంబంధిత శాఖలతో సమావేశం ఏర్పాటు..**

**ఎమ్మెల్యే శంకర్ హామీ.!**

**ఎమ్మెల్యేను సన్మానించిన దివ్యాంగులు సంఘం సభ్యులు..**




**షాద్ నగర్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.వచ్చే నెలలో సదరం క్యాంపు ఏర్పాటు నిర్ణయాన్ని వ్యక్తం చేస్తూ దివ్యాంగులు ఎమ్మెల్యే శంకర్ కు శాలువ,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయా సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వికలాంగుల చైర్మన్ ముత్తినేని వీరయ్య,రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి శైలజ సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో చర్చించుకునే విధంగా సౌకర్యం కల్పిస్తానని పేర్కొన్నారు.అదేవిధంగా గత రెండు నెలల క్రితం ఉప పరికరాలు అందజేస్తామని అలింకో సంస్థ అర్హులైన దివ్యాంగుల నుండి 150కి పైగా ఫిర్యాదులు స్వీకరించారు.50 రోజులలో అందిస్తామని చెప్పారు.కానీ నేటికీ అందించలేకపోయారు.దాదాపు 70రోజులు గడుస్తున్న నేటికీ అందించకపోవడంతో వికలాంగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉప పరికరాలు వేగవంతంగా అందేలా కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఆర్థిక రుణాలు,ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత దివ్యాంగులకు కల్పించాలని,అంతోదయ కార్డులు, ఉచిత బస్సు సౌకర్యం,తదితర అంశాలను వినతి పత్రంలో పొందుపరిచారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగులు మధునాల యాదయ్య నెహ్రూ దిర్షిణం శంకర్, కాంగ్రెస్ నేత కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య విస్తృత పర్యటన..



**బెల్లంపల్లి,సెప్టెంబర్22(సూర్యరేఖ)** మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సోమవారం బెల్లంపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఆయన బజార్, కాంటా చౌరస్తా ప్రాంతాల్లో నడిచి, ప్రజలను స్వాగతించి వారితో మాటాడారు.ఈ సందర్భంగా స్థానికుల సమస్యలు,భవిష్యత్ అభివృద్ధి సూచనలు సవివరంగా తెలుసుకున్నారు.దుర్గం చిన్నయ్య ఆయన ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రజల సంక్షేమం కోసం ముందడుగు వేస్తుందన్న ధీమా ఆయన వ్యక్తం చేశారు.పౌరులందరూ ఆయన పర్యటనతో సంతృప్తి వ్యక్తం చేసి,తమ సమస్యలు నేరుగా తెలియజేయగలకడం ఒక సానుకూల సంకేతంగా విశ్లేషించారు.

## అండగా ఉంటాం..అధైర్య పడొద్దు

**హనుమాన్ నగర్ లో నిరుపేద కుటుంబాలు ఇండ్లు కట్టుకొని ఉంటున్న వారికి న్యాయం చేస్తా..**

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** పేదలకు అండగా ఉంటాం.. ఎవరూ అధైర్య పడొద్దని.. ప్రజల పక్షాన నిలబడి ఇండ్లు నిర్మించుకొని ఉంటున్న కుటుంబాలకు పట్టాలు ఇప్పిస్తానని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.హనుమాన్ నగర్ లో నిరుపేద కుటుంబాలు దశాబ్దాలుగా ఉంటున్న పేద కుటుంబాలకు పట్టాలు ఇప్పించడానికి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.హనుమాన్ నగర్ ప్రజలు సోమవారం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను కలిసి తమ స్థలాలను అధికారులు ఇటీవల పరిశీలించారని ఆయన దృష్టికి తీసుకెళ్లి మొరపెట్టుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...హనుమాన్ నగర్ లో నివసించే ప్రతి ఒక్కరికి పట్టాలు కేటాయించాలని,ఇప్పటికే పలుమార్లు అసెంబ్లీలో మాట్లాడిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అందుకు సానుకూలంగా ఉన్నారని అధికారులు పేదలకు న్యాయం చేయడానికే స్థలాలను పరిశీలించాలని వారికి వివరించారు.స్థానికులు ఎవరు ఆందోళన చెందొద్దని వారందరికీ నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఇల్లు పోతాయని ఎవరైనా చెప్పినా వదంతులు నమ్మొద్దని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు దక్కేలా తాను చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## మోదీ జీవితచరిత్ర నమో ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జీవిత చరిత్ర, గత 11 ఏళ్లలో నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,తెలియజేస్తూ హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో నమో ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్షం కార్యక్రమాల్లో భాగంగా సెప్టెంబర్ 22నుంచి 25వరకు ఈ ఎగ్జిబిషన్ ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు.ఎగ్జిబిషన్ లో ప్రధాని నరేంద్రమోదీ స్ఫూర్తిదాయక క్షణాలు,చారిత్రాత్మక నిర్ణయాలు,అభివృద్ధి కార్యక్రమాల ఫొటోలు ప్రదర్శించడం జరిగిందన్నారు.ఈ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర పదాధికారులు,ఎమ్మెల్సీలు, వివిధ జిల్లాల అధ్యక్షులు,వివిధ మోర్చాల అధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# శిలాఫలకాలను ధ్వంసం చేయడం దుర్మార్గ చర్య





**బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాల ధ్వంసం..**
**పోలీసులకు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు..**

**షాద్ నగర్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** శిలాఫలకాలను ధ్వంసం చేయడం దుర్మార్గ చర్యఅని,ఏదైనా ఉంటే వ్యక్తులతో మాట్లాడాలని బీఆర్ఎస్ నాయకులు,మాజీ జెడ్పీటీసీ కుమారుడు ఎదిర రామకృష్ణ..గంగన్నగూడలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు శిలాఫలకాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై స్పందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన రోడ్ల ప్రారంభోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.ఈ ఘటనపై కొందుర్గు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.గంగన్నగూడ గ్రామం నుంచి ఎదిర వరకు వేసిన బీటీ రోడ్డు ప్రారంభోత్సవ సందర్భంగా అప్పటి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధుల పేర్లతో శిలాఫలకం ఏర్పాటు చేశారు.అలాగే,కొందుర్గు నుండి తంగేళ్లపల్లి వరకు చెరుకుపల్లి విశ్వనాథపూర్ తంగళ్ళపల్లి గ్రామాలకు సంబంధించిన రోడ్ల శిలాఫలకాలను కూడా ధ్వంసం చేశారు.రోడ్లకు సంబంధించిన సూచిక బోర్డులను కూడా తొలగించారు.ఈ విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ నాయకులు వెంటనే గంగన్నగూడ గ్రామానికి వెళ్లి పరిశీలించారు.అనంతరం కొందుర్గు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అలాగే వాటిని తిరిగి పునరుద్ధరించాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ కుమారుడు ఎదిర రామకృష్ణ,ఎదిర మాజీ ఎంపీటీసీ సత్య ప్రమోదరావు,టి.గోపాల్ రెడ్డి, కుమ్మరి బాలరాజ్ యాదిరెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**వెల్జర్ల పాఠశాలకు నీటి ఏర్పాటుకు బోర్ ప్రారంభం..**
**పాఠశాలకు సరిపడిన నీరు లభ్యం..**
**సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు..**

**షాద్ నగర్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఫరక్ నగర్ మండలం వెల్జెర్ల గ్రామ పర్యటన సందర్భంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాఠశాల యాజమాన్యం పాఠశాలలో నీటి సమస్య ఉన్నదని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దృష్టికి తీసుకోవడంతో స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాఠశాలను సందర్శించి వీలైనంత త్వరగా మంచి నీటి ఏర్పాటుకు పాఠశాలలో బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ ప్రకారం సోమవారం గ్రామస్తులు ఉపాధ్యాయులు, విద్యార్థులు సమక్షంలో బోరు ప్రారంభించారు ఈ సందర్భంగా పాఠశాలకు సరిపడిన నీళ్లు రావడంతో గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞత తెలియజేశారు. విద్యార్థుల మౌలిక వసతులు సమస్యలపై ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చూపించే చొరవ గొప్పదని వారు రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞత తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెల్జర్ల మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ అనిమి శివరాజ్ గౌడ్,పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి నాయకులు పాట్లవత్ సంతోష్ నాయ క్ దొడ్లల శేఖర్ కావాలి లక్ష్మయ్య,శివ, (జెట్లీ) అనిమి మహేష్,మంగలి సురేష్,దొడ్డి అభిషేక్ కావాలి వెంకటేష్,యుగేందర్,స్కూల్ హెడ్మాస్టర్ ఇమానియల్,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..

# గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికి తీస్తాం





**అట్టహాసంగా ప్రారంభమైన ఎమ్మెల్యే శంకరన్న క్రికెట్ పోటీలు..**
**క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్,సెప్టెంబర్ 22(సూర్యరేఖ)** గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికి తీయడమే క్రిడల ఉదేశ్యం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.దసరా పండుగ ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే శంకరన్న క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఇందులో భాగంగా మున్సిపల్ స్టేడియంలో స్పెక్ట్రా గ్రూప్,కు చెందిన జగన్మోహన్ ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్,ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ టోర్నమెంట్లో పలు గ్రామీన ప్రాంతాల నుండి 48 టీమ్,లు పాల్గొంటున్నాయి. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో 15 రోజులపాటు మ్యాచ్ లు ఆడానున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ. క్రికెట్ స్టేడియం అభివృద్ధికి రూ.2.70కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలను అలవాటు చేసుకోవాలన్నారు. క్రీడలతో శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉత్సాహం కలుగుతుందన్నారు. టోర్నమెంట్ల ద్వారా గ్రామీణ స్థాయిలోని క్రీడాకారులను వెలికి తీస్తామన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు.ఉత్తమ ప్రతిభ కనభరచిన క్రీడాకారులకు హెచ్ సిఏ ఆధ్వర్యంలో అర్హత పరీక్షలను ఏర్పాటు చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారుల అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్ అగ్గనూరు విశ్వం,కాంగ్రెస్ నాయకులు జమృద్ ఖాన్, బాలరాజ్,అసద్,ముబారక్ అలీ ఖాన్,షాద్ నగర్ క్రికెట్ అసోసియేషన్ చీఫ్ పట్రాన్ ఎండి. కబీర్ అహ్మద్,అధ్యక్షుడు రవితేజ (చిన్న) మేనేజ్మెంట్ మున్నా మతిన్ టిప్పు శివ మహమూద్ ఆయస్, గోపాల్ రెడ్డి,లక్ష్మణ్ కేశవ్ షరీఫ్ జోహెబ్ మధు, తదితరులు పాల్గొన్నారు..

## 2క్వింటాళ్ల 45 కిలోల రేషన్ బియ్యం పట్టివేత..

**ఉట్కూర్ పోలీస్ సబ్ ఇన్స్ స్పెక్టర్ రమేష్**



**నారాయణపేట,సెప్టెంబర్ 22(సూర్యరేఖ)**ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్తాపూర్ గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుంటే ఉట్కూర్ పోలీసులు పిడిఎస్ బియ్యాని పట్టుకున్నారు.గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న ఎరుకలి హరీష్,ను అరెస్టు చేసి 2.45 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎరుకల వెంకటేష్,ఎరుకలి హరీష్,లపై కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రమేష్ తెలిపారు.ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైన అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచిన,రవాణా చేసిన,అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## టీబీ వ్యాధిగ్రస్తులకు,50 పోషకాహార కిట్లు పంపిణీ..



**నారాయణపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)** టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నారాయణపేటలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సిక్తాపట్నాయక్ చేతుల మీదుగా జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. జయచంద్ర మోహన్ సమక్షంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ వై.మల్లికార్జున్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిత్యగౌడ్, కోశాధికారి డాక్టర్ గీత ఆధ్వర్యంలో టీబీ వ్యాధిగ్రస్తులకు 50 పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సత్యప్రకాశ్ రెడ్డి,శ్రీధర్ ఎస్టిఎల్ఎస్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల ఊసే లేదు..

**బెల్లంపల్లి పట్టణంలోని అన్ని వార్డులలో ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి..**
**ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్**



**బెల్లంపల్లి,సెప్టెంబర్22(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలోని అన్ని వార్డులలో ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎంసీపీఐయు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ... బెల్లంపల్లి నియోజకవర్గంలోని 6మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి,బెల్లంపల్లి పట్టణంలో మాత్రం ఇందిరమ్మ ఇండ్లను కేటాయించకపోవడం అనేది చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారా అని,వారు ప్రశ్నించారు.బెల్లంపల్లి పట్టణంలో ప్రజా పాలన కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి పట్టణ ప్రజలకు ఆశ చూపారే తప్ప ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్ల మాటే కరువైందని ఆరోపించారు. ఎంతోమంది నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం కండ్లలో వత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారని,వెంటనే నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి పట్టణంలోని 34 వార్డులలో వున్న ప్రజలకు పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇంద్రమ్మ ఇండ్లు కేటాయించాలని,లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్,తోగరి రాహులు,తదితరులు పాల్గొన్నారు.

# మాకు అన్యాయం జరిగింది,న్యాయం చేయండి

**ప్రజావాణిలో అధికారులకు మొరపెట్టుకున్న అప్పాజీపల్లి గ్రామస్తులు..**



**కొల్చారం,సెప్టెంబర్ 22(సూర్యరేఖ)** మెదక్ నుండి హైదరాబాద్ వెళ్లేందుకు వేసిన 765 జాతీయ రహదారి నిర్మాణానికి మా స్వంత పట్టభూములు కోల్పోయమని దీనికి గాను పాత రోడ్డు భూమిని కేటాయిస్తే సాగుచేసుకొని జీవనం గడుపుతామని జిల్లా కలెక్టర్ కు సోమవారం ప్రజావాణిలో అప్పాజీపల్లి భాదితులు పిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు.మా యొక్క పట్టాభూమిని రోడ్డు విస్తరణలో భాగంగా ఇచ్చినందుకు పాత రోడ్డును మాకు వ్యవసాయం చేసుకొనుటకు గతంలో ప్రభుత్వ అధికారులు హామి ఇవ్వడం జరిగిందన్నారు.అప్పాజిపల్లి గ్రామస్థులం మా స్వంత పట్టా వ్యవసాయ భూమి కొల్చారం గ్రామ శివారులో గల సర్వే నెం.908,901,906,905, 904 లలోని పట్టా భూమిని రోడ్డు విస్తరణలో భాగంగా మేము ప్రభుత్వానికి ఇచ్చామని తెలిపారు.భూమిని మేము రోడ్డుకు ఇచ్చిన సమయంలో గత ప్రభుత్వ ఎమ్మెల్యే మధన్ రెడ్డి,జాయింట్ కలెక్టర్, అర్డీఓ నర్సాపూర్,స్థానిక కొల్చారం తహసీల్దార్ లు వచ్చి మేము ఇచ్చిన భూమికి బదులుగా పాత రోడ్డులో గల భూమి మాకు ఇచ్చుటకు ఒప్పుకొని అధికారులు హామి ఇవ్వడం జరిగింది. అధికారుల హామీ మేరకు ఇట్టి భూమిని మేము సాగుచేసుకుంటాము. ఈనెల రెండవ తేదీన కొల్చారం తహసిల్దార్ కార్యాలయానికి చెందిన కొందరు అధికారులు వచ్చి ఇది ప్రభుత్వ భూమి అని ఖడీలు పాతడానికి ప్రయత్నించారు. కావున తమరితో మరోసారి విజ్ఞప్తి చేయగా మాకు గతంలో నాయకులు,అధికారులు ఇచ్చిన హామీ మేరకు ఇట్టి భూమిని సాగు చేసుకొనుటకు అధికారులకు అదేశాలు జారీచేసి న్యాయం చేయాలని కోరుతున్నాం తెలిపారు.గతంలో కూడా మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నిర్మాణము కొరకు “25 గుంటల” పట్టా భూమిని సైతం ఉచితముగా ఇవ్వడం జరిగిందన్నారు. పిర్యాదు చేసిన అప్పాజిపల్లి మాజీ సర్పంచ్ నాయని సునీత వెంకట్ గౌడ్,రైతులు కన్నీబోయిన రామాంజం, కన్నీబోయిన నర్సింలు యాదయ్య, పోచయ్య సురేష్ లచ్చయ్య కన్నీబోయిన యాదయ్య యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం





**ఈనెల 29న సద్దుల బతుకమ్మ,అక్టోబర్ 2న దసరా.**
**మందమర్రికి మంచి భవిష్యత్తు..**
**జిఎం.రాధాకృష్ణ**

**మందమర్రి,సెప్టెంబర్22(సూర్యరేఖ)** శక్తి స్వరూపిణి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పండగలో ఒక్కో రోజు ఒక్కో అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మొదటి రోజున శైలపుత్రి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి భక్తి నిష్ఠలతో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ పూజ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ వాణి దంపతుల చేతుల మీదుగా వేద పండితుల మంత్రాల నడుమ కలశ గణపతి పూజ, పుణ్యావాహచనము,అఖండ దీపారాధన, రక్షాబంధనం గావించి జగన్మాత విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేడుకగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞా చార్యులు గోవర్ధనగిరి అనంతాచార్యులు నరసింహాచార్యులు, కృష్ణకాంతాచార్యులు మాట్లాడుతూ... పట్టణంలోని శ్రీవెంకటేశ్వర దేవాలయంలో గత 53 సంవత్సరాలుగా సింగరేణి ఆద్వర్యంలో స్థానిక భక్తుల సహాయ సహకారాలతో నిరాటంకంగా అమ్మవారి ప్రతిష్టాపన ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఆశ్వయుజ నక్షత్ర పాడ్యమి రోజున అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు మొదటి రోజు అట్టహాసంగా ప్రారంభించుకున్నామని తెలిపారు. ఆదిపరాశక్తి అపరాజితా మాత అందరినీ అనుగ్రహిస్తూ భక్తులకు ఎటువంటి ఈతి బాధలు లేకుండా భూత, ప్రేత,పిశాచ బాధలు,దృష్టి దోషాలు తొలగిపోవడానికి అమ్మవారి అనుగ్రహం తప్పనిసరిగా ఉండాలని అన్నారు.నేటి నుండి అక్టోబర్ 2వ తారీఖు విజయదశమి వరకు ఉత్సవాలు కొనసాగుతాయని 3వ తారీఖున నిమజ్జనం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. తిథులు హెచ్చు తగ్గులతో సద్దుల బతుకమ్మకు విజయదశమి పండుగకు రెండు రోజులు ఎడరావడం జరిగిందని,ఈ నెల29న సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకోవాలని అక్టోబర్ 2వ తారీఖున దసరా జరుపుకోవాలని స్పష్టం చేశారు.

**ఏరియాకు మంచి భవిష్యత్తు..**
**జిఎం.రాధాకృష్ణ**

ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ...జగన్మాత మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు భీకరంగా యుద్ధం చేసి ఆరాక్షసుడిని వధించి దుర్గాదేవి విజయం సాధించిన సందర్భంగా 10 రోజుల పాటు సంతోషంగా ప్రజలంతా దుర్గాదేవి పూజ,దసరా పండుగ జరుపుకుంటున్నామని అన్నారు. మందమర్రికి మంచి భవిష్యత్తు ఉందని,కేకే ఓసిలో ఇంకా 13 సంవత్సరాలకు సరిపడ బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని,త్వరలో ఆర్కెపి ఓసి మరల ప్రారంభం కానుందని,దీంతో 18 సంవత్సరాల భవిష్యత్తు ఉందని,అలాగే ఏరియాలో శ్రావణ్ పల్లి ప్రారంభం కానుందని,కాసిపేటలో రెండు గనులు నడుస్తున్నాయని మొత్తంగా మందమర్రి ఏరియాకు మంచి భవిష్యత్తు ఉందని,రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని కోరారు.అలాగే దసరా రోజున సింగరేణి పాఠశాల మైదానంలో సింగరేణి సౌజన్యంతో జరిగే రామ్ లీలా కార్యక్రమంలో పట్టణ పరిసర ప్రాంత ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి,విగ్రహ దాత శ్రీకాంత్ రెడ్డి, దుర్గా పూజ నిర్వాహక కమిటీ సభ్యులు,సింగరేణి అధికారులు కార్మికులు, నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# రోడ్లపై తిరిగె ఆవులను యజమానులకు అప్పగించండి

**లేదా ఆవులను గోశాలకు తరలించండి..**
**విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి..**



**నారాయణపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలో రోడ్లపైన ఉన్న ఆవులను యజమానుల కైనా అప్పగించేలా చర్యలు తీసుకోవాలని..లేదా గోశాలకు తరలించేలా ప్రత్యేక చొరవచూపాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో సోమవారం నారాయణ పేట మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఆవులకు లంపిస్ అనే వ్యాధి సోకి ఇప్పటికే ఐదు ఆవులు మృత్యువాత పడ్డాయని అన్నారు.అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలను తిని ఆవులు అనారోగ్యం పాలవుతున్నాయన్నారు.ఈ అంశాలపై వెంటనే కమిషనర్ స్పందించి చొరవ తీసుకోవాలని వినతి పత్రం అందజేసిన వారిలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్,బజరంగ్దళ్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్,నగర అధ్యక్షులు నీరటి వెంకటేష్ విజయ్ ఆకాష్ అనిల్ చక్రి శివలడ్డు నగేష్ చరణ్ సతీష్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆద్వర్యంలో పేద కుటుంబానికి చేయూత..

**నిత్యవసర సరుకులు పంపిణీ..**



**మందమర్రి,సెప్టెంబర్22(సూర్యరేఖ)**పట్టణంలోని 3వ జోన్ రామాలయం ప్రాంతంలో నివసిస్తున్న పేద కుటుంబానికి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు నిత్యవసర సరుకులు అందించి అండగా నిలిచారు.టైలర్ వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న హనుమాండ్ల శ్రీనివాస్ గత కొద్ది కాలంగా పక్షవాతంతో మంచానికి పరిమితం కావడంతో పూట గడవని పరిస్థితి నెలకోంది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ముందుకు వచ్చి తమ వంతుగా బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.మాయ ఫౌండేషన్ సహకారంతో 25 కిలోల బియ్యం నెలకి సరిపడా నిత్యవసర సరుకులను అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్,జిల్లా అధ్యక్షుడు నందిపాటరాజ్ కుమార్ లు మాట్లాడుతూ...మందమర్రి మండలంలో ఎక్కడైనా నిరుపేదలకు ఏదైనా కష్టం వేస్తే మా సంస్థ దృష్టికి తీసుకురావాలని,సంస్థ తరఫున దాతల సహకారం తీసుకుని సహాయం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు జావిద్ పాషా,చిలువేరి రాజు,నాగరాజు,శేఖర్,అరుణ్ దేవ్, తదితరులు పాల్గొన్నారు.

## కోమటిపల్లిలో చీకటి రాజ్యం

**అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల మండిపాటు..**



**రామాయంపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)**పట్టణ పరిధిలోనే ఉన్నా కోమటి పల్లి గ్రామ దృశ్యం రాత్రివేళల్లో చీకటిమయం అవుతుంది.వీధి దీపాలు పని చేయకపోవడం వల్ల గ్రామం మొత్తం అంధకారంలో మునిగిపోతుంది.ఇలాంటి దృశ్యం చూస్తుంటే గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ ప్రజలు పలుమార్లు సమస్యను మున్సిపల్ కమిషనర్ దేవేందర్ దృష్టికి తీసుకెళ్లినా, స్పందన మాత్రం కనిపించలేదని ఆరోపిస్తున్నారు. “ఒక చిన్న ఏవి స్విచ్ బిగించడం కూడా చేయలేని అధికార నిర్లక్ష్యం వలన మేము ఈ ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు మండిపడ్డారు. ముఖ్యంగా విద్యార్థులు,మహిళలు,వృద్ధులు రాత్రివేళల్లో బయటకు రావడానికి భయపడే పరిస్థితి నెలకొంది.వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రివేళల్లో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చీకటి వీధుల్లో పాములు,కుక్కలు తిరుగుతున్నాయని,రాత్రి వేళల్లో పిల్లలను బయటకు పంపడం కూడా భయంకరమైందని తల్లిదండ్రులు చెబుతున్నారు.పట్టణ పరిధిలోని సమస్యల పట్ల మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## తెలంగాణభవన్ లో కేటీఆర్ తో సాయిజెన్ శేఖర్



**హైదరాబాద్,సెప్టెంబర్22(సూర్యరేఖ)** తెలంగాణభవన్ లో జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై, బతుకమ్మ సంబరాలపై జరిగిన సమావేశంలో భారత రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కేటీఆర్ తో రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిజన్ శేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ ఇది తెలంగాణ భవన్ కాదని,జనతా గ్యారేజ్ అని,అన్ని సమస్యలు పరిష్కరించబడతాయని వెల్లడించారు.రాబోయే ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు విజయం కోసం కృషి చేయాలని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,నాయకులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు పూర్తి చేయాలి






తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

**నారాయణపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)** జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు.దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన,పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి,భూములను సేకరించేలా చర్యలు తీసుకో వాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండ ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్రఅభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వీడియోకాన్ఫరెన్స్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.శ్రీను, ఆర్.డి.ఓ రామచందర్ అధికారులు తదితరు లు పాల్గొన్నారు.

## అటవీ భూముల కేటాయింపు,కోర్టు కేసులు పరిష్కార ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలి

**సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లుకు ఆదేశాలు..**




**కామారెడ్డి,సెప్టెంబర్22(సూర్యరేఖ)** డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ఆర్అండ్ బిశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సిఎస్ రామకృష్ణా రావు,ఆర్ అండ్ బి కార్యదర్శి వికాస్ రాజ్,లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పనులు వేగవంతం చేయుటపై ముఖ్యమంత్రి పలు సూచనలు జారీ చేశరు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి,భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు.భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం చేశారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి,రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్,అటవీశాఖ అధికారి నికిత,బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి,జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్,ఎల్లారెడ్డి ఆర్టీవో పార్థసింహారెడ్డి ఆర్అండ్ బి, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు

# లాభాల ప్రకటన కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉంది

**లాభాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి..**

**లాభాల వాట కార్మికులకు నిరాశ..**

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి**




**మందమర్రి,సెప్టెంబర్22(సూర్యరేఖ)** సింగరేణి లాభాల ప్రకటన కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందని,సింగరేణి సంస్థ సాధించిన లాభాలపై యాజమాన్యం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ... సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలు ప్రకటించకుండా ఆర్థిక సంవత్సరం ముగిసి నెలలు గడుస్తున్నప్పటికీ కార్మికులు కార్మిక సంఘాల ఆందోళన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ముఖ్యమంత్రితో లాభాలు ప్రకటించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలు 6394 కోట్లు కాగా అందులో 4034 కోట్లు పక్కనపెట్టి 2360 కోట్లపై 34 శాతం 802.40 కోట్లు కార్మికులకు చెల్లిస్తున్నా మని ప్రకటించడం కార్మికులను మోసగించడమే నని ఆయన యజమాన్యం ప్రభుత్వంపై మండి పడ్డారు. కాంట్రాక్ట్ కార్మికులకు గత సంవత్స రంలో ఐదు వేలు చెల్లిస్తే ఈసారి ఐదు వేల ఐదు వందలు చెల్లించడానికి నిర్ణయించారని,లాభాల వాటా చెల్లింపులో పర్మినెంట్,కాంట్రాక్ట్ కార్మికులకు నిరాశే మిగిల్చారని,వాస్తవ లాభాలు దాచిపెట్టి 6 నెలలుగా కార్మికులను కార్మిక సంఘాలను ఆందోళన బాట పట్టించి చివరకు రాష్ట్ర ప్రభుత్వం జోక్యాన్ని కల్పించి కార్మికులను మరోసారి మోసం చేయడానికి కారణమైన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను కార్మికులు నిలదీయాలని కోరారు. లాభాల వాటా ప్రకటన సందర్భంగా కార్మికులు ఆశించిన విధంగా మారుపేర్ల సమస్య పరిష్కారం సొంతింటి పథకం అమలు,రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ రూ.42 వేల కోట్ల చెల్లింపు,అలవెన్స్ లపై ఇన్కమ్ టాక్స్ కార్మికులకు తిరిగి చెల్లింపు,దసరా సెలవు అక్టోబర్ 3 న ఇవ్వడానికి అంగీకారం తదితర అంశాలపై పరిష్కారం దొరుకుతుందని ఆశించిన కార్మికుల ఆశలు అడియాసలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజకీయ జోక్యాన్ని తగ్గించడానికి ఐక్య పోరాటాలే పరిష్కారం అన్న విషయం గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు.గత సంవత్సరం లాభాలను పంపిణీ చేయగా మిగిలిన డబ్బులు,ఈ సంవత్సరం మిగిలిన డబ్బులు అసలు ఎటు పోతున్నాయో తెలియని పరిస్థితి ఉందని ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సింగరేణి లాభాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆయుర్వేదిక్ మెగాహెల్త్ క్యాంప్..

**నారాయణపేట,సెప్టెంబర్22(సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డులో ఉన్న ఏరియా ఆసుపత్రిలో ఈనెల 23వ తేదీన మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజలకు ఉచిత ఆయుర్వేదిక్ మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని,ఆయుర్వేదిక్ డాక్టర్ హరీష్ చక్ర,ఆయుష్ విభాగం డాక్టర్ రఘుకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

## మహిళ హత్య కేసులో పురోగతి..

**సీసీ కెమెరాల ఆధారంగానే నిందితులను పట్టుకున్నట్టు తెలిసింది..**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్22(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ కిస్మత్ పూర్ బ్రిడ్జి క్రింద ఈనెల16న జరిగిన మహిళ హత్య కేసులో పోలీసులు పురోగతిని సాధించినట్లు తెలిసింది.కిడ్నాప్ చేసి అత్యాచారం చేసి అతి దారుణంగా హత్య చేసి 7రోజులు గడిచింది..పోలీసులకు సరైన ఆధారాలు దొరకక పోవడంతో హంతకులను పట్టుకోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసులు ఎస్ఓటీ సహా..ప్రత్యేక బృందాలు ఏర్పడి గాలించారు. ఎట్టికేలకు సవాల్ గా తీసుకున్న పోలీసులు నిందితులను పట్టుకున్నట్టు సమాచారం.హత్యకు గురైంది మల్లేపల్లి ప్రాంతానికి చెందిన మహిళగా పోలీసులు గుర్తించారు. రాజేంద్రనగర్ హైదర్ గూడలోని ఓ కల్లు కాంపౌండ్ లో కల్లుతాగి స్పృహ కోల్పోయిన మహిళను బలవంతంగా ఆటోలో కిడ్నాప్ చేసిన ఆటో డ్రైవర్లు ఆమెను కిస్మత్ పూర్ బ్రిడ్జి కిందికి తీసుకెళ్లి అత్యాచారం చేసినట్లు తెలుస్తుంది.ఆ తర్వాత హత్య చేసినట్లు తెలిసింది. అనంతరం మృతదేహాన్ని అక్కడే పడేసి పారిపోయిన హంతకులను పోలీసులు శ్రమించి సీసీ కెమెరాల ఆధారంగా రాజేంద్రనగర్ పోలీసులు, ఎస్ఓటీ బృందం అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. పోలీసులు మహిళ హత్య కేసులో పురోగతి సాధించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. త్వరలోనే మీడియా సమావేశం ఏర్పాటు చేసి హత్య వివరాలను వెల్లడించుకున్నట్లు సమాచారం..

## ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**తొలి రోజు బాలా త్రిపుర సుందరిగా అమ్మవారి దర్శనం..**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 22(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి దర్శనానికి ఆలయ ప్రాంగణాలలో భక్తులు బారులు తీరారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆశ్వయుజ పాడ్యమి నుంచి ప్రారంభమయ్యే దేవినవరాత్రి ఉత్సవాలు విజయదశమి వరకు జరుగుతాయి.అమ్మవారికి ఆలయ అర్చకులు అభిషేకాలను నిర్వహించారు.కలష స్థాపన చేసిన అనంతరం అమ్మవారిని బాలాత్రిపుర సుందరీగా అలంకరించారు.తొలి రోజు అమ్మవారు భక్తులకు బాలా త్రిపుర సుందరిగా దర్శనం ఇచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజల నిర్వహించారు.ఈ వేడుకల్లో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు మండపల వద్ద కల్పించి వారికి ప్రత్యేక దర్శనాలు కల్పించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు చెప్పారు.

**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్..**

దుర్గానగర్ జయదుర్గాదేవి ఆలయంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పూజా కార్యక్రమాలలో భాగంగా హోమం కార్యక్రమాన్ని జరిపారు.హోమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.11 రోజులపాటు దుర్గమ్మ భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. దసరా ఉత్సవాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరగాలని కోరుకున్నానరి..అందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



## 'నటుడిగా ప్రాణం పోసిన సినిమా': మెగాస్టార్ చిరంజీవి ట్వీట్


సినీ రంగంలో స్టార్ అనే హెూదా చాలామందికి వస్తుంది. కానీ ఆ గుర్తింపును కెరీర్ మొత్తం కొనసాగించాలంటే అందరికీ సాధ్యం కాకపోవచ్చు. ఇక ఇండస్ట్రీలో మెగాస్టార్ అనిపించుకునే అదృష్టం కొందరికే ఉంటుంది. మన తెలుగు సినీరంగంలో అలాంటి ఘనత సొంతం చేసుకున్న హీరో ఆయనొక్కరే. మన టాలీవుడ్‌లో ఇప్పటికీ.. ఎప్పటికీ ఆయనే మెగాస్టార్. ఆయనే మన కొణిదెల శివ శంకర వరప్రసాద్ అలియాస్ చిరంజీవి. చిరంజీవి తన కెరీర్ మొదలుపెట్టి 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఎమోషనల్ పోస్ట్ చేశారు. 22 సెప్టెంబర్ 1978న ప్రాణం ఖరీదు ?అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యానని ట్వీట్ చేశారు. ఈ చిత్రం ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి మీ ముందు మెగాస్టార్‌గా నిలబెట్టిందన్నారు. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటానని పోస్ట్ చేశారు. చిరంజీవి తన ట్వీట్‌లో రాస్తూ..'22 సెప్టెంబర్ 1978 'కొణిదెల శివ శంకర వరప్రసాద్' అనబడే నేను.. ప్రాణం ఖరీదు.. చిత్రం ద్వారా 'చిరంజీవిగా' మీకు పరిచయం అయ్యి నేటితో 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ చిత్రం ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా , ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే... అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే కారణం. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవమర్యాదలు నావీ కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎల్లప్పటికీ ఇలాగే కొనసాగాలి అని కోరుకుంటూ... కృతజ్ఞతలతో మీ చిరంజీవి' అంటూ పోస్ట్ చేశారు. ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది.

## ప్రేమలో ఉన్నందుకు తగిన శాస్తి.. హీరోయిన్ ఆవేదన




రామ్ గోపాల్ వర్మ తీసిన 'వంగవీటి' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన నైనా గంగూలీ.. తర్వాత కూడా ఆర్జీవీ తీసిన 'డేంజరస్' అనే మూవీలో నటించింది. వీటితో పాటు జోహార్, మళ్లీ మొదలైంది, తగ్గేదే లే తదితర చిత్రాలతోనూ అలరించింది. గతేడాది ఈమె కన్నడలోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. అయితే తన బాయ్ ఫ్రెండ్ తనని వేధిస్తున్నాడని చెప్పి ఇన్ స్టాలో ఈమె పోస్ట్ పెట్టింది. అయితే ఎవరు ఏంటి అనేది మాత్రం బయటపెట్టలేదు. 'నా వ్యక్తిగత విషయాలు కొన్ని మీకు చెప్పే టైమ్ వచ్చింది. గత మూడేళ్లుగా నేను ఎక్కడా పనిచేయలేదు. దానికి ఓ కారణముంది. కానీ ఇప్పుడు అదెందుకో చెప్పేందుకు మీ ముందుకొచ్చాను. కోల్‌కతాకి చెందిన కొరియోగ్రాఫర్‌తో గత కొన్నేళ్ల నుంచి నేను రిలేషన్‌లో ఉన్నాను. కానీ ప్రేమలో ఉన్నందుకు నాకు తగిన శాస్తి జరిగింది. ప్రతిరోజూ శారీరకంగా, మానసికంగా టార్చర్ అనుభవిస్తున్నాను. ఆర్థిక ఇబ్బందులు కూడా చుట్టుముట్టాయి. అతడి ప్రియుడు త్వరలోనే బయటపెడతాను' అని నైనా గంగూలీ ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. కోల్‌కతాలో పుట్టిన నైనా.. మోడలింగ్ చేసింది. అలా రాంగోపాల్ వర్మ దృష్టిలో పడింది. హీరోయిన్‌గా పలు సినిమాలు చేసింది. మరి రిలేషన్?లో ఉండటం వల్ల మూవీస్ చేయకపోవడం, ప్రియుడు వేధింపులు చూస్తుంటే విషయం ఏదో పెద్దగానే ఉన్నట్లు కనిపిస్తుంది. మరి ఆ కొరియోగ్రాఫర్ ఎవరో ఏంటో నైనా చెప్తే అసలు విషయం ఏంటనేది క్లారిటీ రావొచ్చు.

## 'బ్రహ్మానందం' పాపులర్ డైలాగ్‌తో సాంగ్




ప్రియదర్శి నిహారిక ఎన్ఎమ్ కలిసి నటిస్తోన్న కొత్త చిత్రం 'మిత్ర మండలి'. కామెడీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు విజయేందర్ తెరకెక్కించారు. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాంగ్‌ను విడుదల చేశారు. 'జంబర్ గింబర్ లాలా' లిరిక్స్‌తో ఉన్న ఈ సాంగ్ అందరినీ మెప్పించేలా ఉంది. శ్రీనువైట్ల తెరకెక్కించిన 'వెంకీ' సినిమాలో గజాలా పాత్రలో బ్రహ్మానందం తన కామెడీతో అదరగొట్టారు. ఆ మూవీలో 'జంబర్ గింబర్ లాలా' అంటూ బ్రహ్మీ పాడే సాంగ్ ఇప్పటికీ సోషల్‌మీడియాలో తెగ వైరలవుతోంది. తాజాగా ఇదే లైన్‌తో ఏకంగా సాంగ్ లో వాడారు. హీరో ప్రియదర్శి, 'మ్యాడ్' ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం మిత్ర మండలి. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే వ్యవహరిస్తున్నారు. 'మిత్ర మండలి' అనేది స్నేహం ప్రధానంగా నడిచే కథ. ఇది ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని అందించనుంది. అక్టోబర్ 16న ఈ చిత్రం విడుదల కానుంది.




## పవన్ కల్యాణ్ "ఓజీ" తుపాను మొదలైంది..

### ఫైనల్ ట్రైలర్‌తో మాస్ హంగామా !

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిన్న (సెప్టెంబర్ 21) జరిగిన ఓజీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ అభిమానులకు మరచిపోలేని తీపి జ్ఞాపకాన్ని అందించింది. ఈ ఈవెంట్‌లో ట్రైలర్ రిలీజ్ చేయాలని మేకర్స్ భావించిన పూర్తి వర్క్ కాకపోవడం వలన పోస్ట్ చేయాలని అనుకున్నారు. కాని పవన్ కళ్యాణ్ సూచన మేరకు అప్పటి వరకూ రెడీ అయిన ట్రైలర్‌ను అక్కడే విడుదల చేయడం జరిగింది. ఇక కొద్ది సేపటి క్రితం ఫైనల్ వెర్షన్ "ఓజీ" థియేట్రికల్ ట్రైలర్ విడుదలైంది. ఇది విడుదలవ్వగానే సోషల్ మీడియాను, సినిమా వర్గాలను పూర్తిగా షేక్ చేస్తోంది. దర్శకుడు సుజీత్ ఫుల్ మేకోవర్, తమన్ అదిరే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పవన్ కళ్యాణ్ పవర్‌ఫుల్ డైలాగ్స్, విలన్ లుక్స్ ఈ ట్రైలర్‌ను కొత్త రేంజ్‌కి తీసుకెళ్లాయి. ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ అవతారం, స్టైల్ , తమన్ మ్యూజిక్ , రిచ్ విజువల్స్ , క్లాస్ టు మాస్ పాకేజింగ్, చివర్లో పవన్ చెప్పిన "నా కొడకల్లారా..!" పంచ్ డైలాగ్ పూనకాలు తెప్పిస్తున్నాయి. ఈ డైలాగ్ విన్నవెంటనే అభిమానుల్లో గూస్‌బంప్స్ పుట్టించడంతో పాటు, ట్రైలర్‌కు ఊహించని రేంజ్‌లో బజ్ తీసుకొచ్చింది. గతంలో "లాస్ట్ పంచ్ మనదైతే వచ్చే కిక్కే వేరప్ప" లాంటి డైలాగ్ ఎంత హైప్ తీసుకువచ్చిందో, ఇదీ అదే స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.ఏపీ డిప్యూటీ సీఎం పదవి చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి ఈ స్థాయి మాస్ యాంగిల్ రావడం అభిమానుల్లో సంబరాలు తెచ్చిపెట్టింది. రాజకీయంగా బిజీగా ఉన్నప్పటికీ, పవన్ తన అభిమానుల కోసం, "ఓజీ" చిత్రాన్ని పట్టుదలగా తీసుకొని పూర్తి చేశాడు. సినిమా పై ఆయన ఉన్న డెడికేషన్ ట్రైలర్‌తో తెలిసిపోతుంది.

ప్రస్తుతం "ఓజీ" ట్రైలర్ ట్రెండింగ్‌లో టాప్‌లో ఉంది. ట్విట్టర్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ప్రతి ప్లాట్‌ఫామ్‌లోనూ "ఓజీ" ట్రైలర్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలామంది ఫ్యాన్స్, సినీ విశ్లేషకులు ఒకే మాట అంటున్నారు .."ఇది తొలిరోజే ?100 కోట్లు రాబట్టే సినిమా!" అని కామెంట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 25న, విజయదశమి కానుకగా "ఓజీ" గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది. విడుదలకు ముందే ఈ స్థాయిలో హైప్ ఉండడం సినీ ఇండస్ట్రీకి ఒక పెద్ద విషయమే. "గెట్ రెడీ%ొా% పవన్ కళ్యాణ్ 'ఓజీ'తో తెరపై మాస్ తుఫాన్‌ను ఎవరూ ఆపలేరు అంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,